VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 14-06-2023 సంపుటి : 04 సంచిక : 251 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఉద్యోగులు బాగుండాలి.. చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం: సీఎం జగన్



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉద్యోగ సంఘాలు భేటీ అయ్యాయి. తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో పలు విభాగాలకు చెందిన ఉద్యోగ సంఘాలు సీఎం జగన్‌తో సమావేశమయ్యారు.ఉద్యోగులకు సంబంధించిన అంశాల్లో కేబినెట్ నిర్ణయాలు, జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే డెలివరీ మెకానిజం బాగుంటుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. ఉద్యోగుల్ని సంతోషంగా ఉంచడానికి ప్రతి కార్యక్రమం మనసా, వాచా కర్మేణా చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని తెలిపారు.తన మనసు ఎప్పుడూ ఉద్యోగులకు మంచి చేయడం కోసమే ఉంటుందని.. రాజకీయ కారణాలతో ఎవరైనా ఏదైనా చెప్పినా వాటిని విశ్వసించనవసరం లేదని సూచించారు. ఉద్యోగులు బాగుండాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. తొలిసారి ప్రభుత్వం సమస్యలను సమస్యలుగా వదిలేయకుండా.. ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం చూపించాలని ప్రయత్నిస్తున్నామని చెప్పారు. దాని వల్ల ఉద్యోగులకూ, రాష్ట్ర ప్రభుత్వానికీ మంచి జరగాలని ఆలోచన చేశామన్నారు. జీపీఎస్ కోసం రెండు సంవత్సరాలు కసరత్తు చేశామని సీఎం జగన్ వివరించారు.'ఉభయ ప్రయోజకరంగా ఉండే విధంగా జీపీఎస్‌ను రూపొందించాం.



2003లో ప్రభుత్వాలు ఇది అయ్యేపని కాదని చేతులు ఎత్తేశాయి. ఆ పరిస్థితి కూడా రాకూడదు, ఉద్యోగులు రోడ్డుమీదకు రాకూడనే ఉద్దేశ్యంతో ఎంతో ఆలోచన చేశాం. మీరు ఈ రోజు తీసుకుంటున్న జీతం బేసిక్‌లో కనీసం 50 శాతం పెన్షన్‌గా వచ్చేలా ఏర్పాటు చేశాం. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణలోకి తీసుకుని డీఆర్‌లు జీపీఎస్‌లో ఇస్తున్నాం. రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలు స్థిరంగా మెయింటైన్ కావడానికి తగినట్టుగా గ్యారంటీ పెన్షన్ స్కీంను తీసుకువచ్చాం. 1.35 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించాం. వీళ్లందరూ భవిష్యత్తులో జగన్ నాకు మంచి చేశాడన్న మాట రావాలే తప్ప.. మరో మాట రాకూడదని, ఉద్యోగులకు మంచి జరగాలని చేశాం. ఇంత సిన్సియర్‌గా ఒక పరిష్కారం వెదికిన పరిస్థితి రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. భవిష్యత్‌లో జీపీఎస్ అనేది దేశానికే రోల్ మోడల్ అవుతుంది. ఈ పథకం ఉద్యోగులకు మేలు చేస్తుంది. మీకు అన్ని రకాలుగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. ఈ ప్రభుత్వం మీది. మిమ్మల్ని పూర్తిగా భాగస్వామ్యులు చేసుకున్నాం. మీ మొహంలో చిరునవ్వు ఉంటేనే మీరు బాగా చేయగలుగుతారు. ప్రజలు సంతోషంగా ఉంటారు. రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలను కాపాడినట్టు అవుతుంది' అని సీఎం జగన్ పేర్కొన్నారు.అదే విధంగా ఉద్యోగులకు సంబంధించి కేబినెట్ నిర్ణయాలన్నీ కూడా 60 రోజుల్లోగా అమల్లోకి రావాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఎక్కడా జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, డైలీ వేజెస్ కేటగిరీ ఉద్యోగులను కూడా ఆప్కాస్ పరిధిలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు.

## సీఎం జగన్‌తో కేంద్రమంత్రి మర్యాదపూర్వక భేటీ



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావు కరాడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారుసీఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో కేంద్రమంత్రి భగవత్ సమావేశమయ్యారు. విజయవాడకు వచ్చిన భగవత్ కిషన్‌రావు.. సీఎం జగన్‌ను కలిశారు. ఈ మేరకు సీఎం జగన్‌ను కేంద్రమంత్రి భగవత్ సన్మానించగా.. కేంద్రమంత్రి భగవత్ కిషన్‌రావును సీఎం జగన్ సన్మానించారు. అనంతరం వెంకటేశ్వరుని ప్రతిమను కేంద్రమంత్రి భగవత్ కిషన్‌రావకు బహుకరించారు సీఎం జగన్.

## 'బీజేపీలో టీడీపీ కోవర్టులు ఉన్నారు'

విజయవాడ: బీజేపీలో టీడీపీ కోవర్టులు ఉన్నారని విమర్శించారు



మంత్రి కొట్టు సత్యనారాయణ. టీడీపీ కోవర్టుల స్క్రిప్ట్‌ను అమిత్ షా, నడ్డా చదవినట్లున్నారని మండిపడ్డారు మంత్రి.పలు సందర్భాల్లో సీఎం జగన్‌ను ప్రధాని మెచ్చుకున్నారనే విషయాన్ని మరోసారి గుర్తుచేశారు మంత్రి కొట్టు సత్యనారాయణ.ప్రధాని మాట్లాడిందానికి విరుద్ధంగా అమిత్ షా, నడ్డాలు మాట్లాడతున్నట్లుంది. సీఎం జగన్‌పై ప్రధాని మోదీకి విశ్వాసం ఉంది. కేంద్రం-రాష్ట్రం మధ్య ఎలాంటి గ్యాప్ లేదు. మోదీ 9 ఏళ్ల పాలన విజయాలపై పెట్టిన సభలో ఏం మాట్లాడారు?, చెప్పుడు మాటలు విని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా?, ' ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ నిలబెట్టుకోవాలి. రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దుపై ప్రకటన చేయాలి' అని మంత్రి కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## వైద్య ఆరోగ్య శాఖపై సిఎం జగన్ సమీక్ష.. ప్రతిచోటా ఫిర్యాదుకు ఫోన్ నంబర్లు



తాడేపల్లి: వైద్య, ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండకూడదని సిఎం పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి ప్రతిచోటా ఫోన్ నంబర్ ఉండాలని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్ ను సమర్థవంతంగా అమలు చేయాలని హెచ్చరించారు. పిహెచ్ సిలు, విలేజ్ క్లినిక్స్ పనితీరు మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు.విలేజ్ క్లినిక్ స్థాయిలో కంటి పరీక్షలు కూడా నిర్వహించాలన్నారు. రిక్రూట్ మెంట్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని సిఎం జగన్ పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖలో ఎక్కడా సిబ్బంది కొరత ఉండకూడదని సిఎం వెల్లడించారు. ఒక ఐఎఎస్ నేతృత్వంలో ఎప్పటికప్పడు ఖాళీలను భర్తీ చేయాలని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులపై చర్చించారు. చరిత్రలో నిలిచేలా మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు.

# అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణ..



న్యూఢిల్లీ,జూన్13, వైఎస్ వివేకా కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణ 19కి వాయిదా పడింది. సీనియర్ల లాయర్ల వాదనలను వినబోమని కోర్టు చెప్పడం వల్ల తన కేసును సునీతారెడ్డి తానే వాదించుకున్నారు. సీనియర్ లాయర్ల వాదనలు విననందున సీబీఐకి నోటీసులు జారీచేసే విషయాన్ని ధర్మాసనం పట్టించుకోలేదు. అదనపు డాక్యుమెంట్లు దాఖలు చేయడానికి సునీతారెడ్డికి సుప్రీంకోర్టు అవకాశం ఇచ్చింది. వివేకానందరెడ్డి హత్య కేసులో హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును సునీత ఆశ్రయించిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం విచారణ నిర్వహించింది. తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ముందస్తు

### తన కేసును తానే వాదించుకున్న సునీత
### తదుపరి విచారణ 19కి వాయిదా

బెయిల్ ఇచ్చే సమయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోలేదు. సీబీఐ సేకరించిన సాక్ష్యాలను పరిగణలోకి తీసుకోలేదు. అత్యున్నత న్యాయస్థానం చెప్పిన అంశాలకు విరుద్ధంగా అవినాష్ రెడ్డికి హత్య కేసులో ముందస్తు బెయిల్ మంజూరు అయింది. అవినాష్ రెడ్డి సీబీఐ దర్యాప్తుకు ఏమాత్రం సహకరించడం లేదు. చివరిగా సీబీఐ విచారణకు రమ్మంటూ మూడుసార్లు నోటీసులు ఇచ్చినా కూడా ఆయన హాజరు కాలేదు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తల్లి అనారోగ్యంతో ఉందనే కారణాలు చూపి అవినాష్ రెడ్డి హాస్పిటల్‌లో షెల్టర్ తీసుకున్నారు. సీబీఐ అరెస్టు చేయకుండా అవినాష్ రెడ్డి ఆయన మద్దతుదారులు, గూండాలు అడ్డుపడ్డారు. స్థానిక పోలీసుల సమక్షంలోనే అవినాష్ రెడ్డి ఘటన స్థలంలోని ఆధారాలు చెరిపేశారు. ఆధారాలు చెరిపేయటమే కాకుండా గుండెపోటుతో చనిపోయినట్లుగా కథను అల్లి ప్రచారం చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా చూశారు. సిట్టింగ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న అవినాష్ రెడ్డి ఇతర నిందితులతో కలిసి.. రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం సహకారంతో.. అధికార పార్టీలోని కీలక వ్యక్తుల మద్దతుతో అదేపనిగా సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరిస్తున్నారు. దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులకు వ్యతిరేకంగా తప్పుడు ఫిర్యాదులు చేయడమే కాకుండా కేసులు నమోదు చేయించారు.

## 'అవినీతి ఎక్కడ జరిగిందో అమిత్ షా, నడ్డాలు చెప్పలేకపోయారు'

అమరావతి: కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఎప్పుడూ సహకారం ఉంటూనే ఉంటుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.కేంద్రానికి రాష్ట్రం, రాష్ట్రానికి కేంద్ర సహకారం ఉంటుందని, పార్టీ వేరు, ప్రభుత్వం వేరని ఆయన పేర్కొన్నారు.రెండు ప్రభుత్వాల మధ్య ఎప్పటికీ సత్సంబంధాలు ఉంటాయన్నారు విజయసాయిరెడ్డి.అవినీతి ఎక్కడ జరిగిందో అమిత్ షా, నడ్డా చెప్పలేకపోయారని,కేంద్రం ఇచ్చే నిధులకు ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు కదా.. వాళ్ల ఆడిటింగ్‌లో ఎక్కడైనా అవినీతిని గుర్తించారా అని ప్రశ్నించారు. అవినీతి అని సాధారణంగా ఆరోపణలు చేశారని, రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దుపై ప్రకటన చేయలేదని, విభజన చట్టంలోని హామీలను కేంద్రం నెరవేర్చలేదన్నారు.ఏ పార్టీతోనూ వైఎస్సార్‌సీపీ పొత్తు పెట్టుకోదని, చంద్రబాబు ట్రాప్‌లో అమిత్ షా పడతారా?, బాబు ట్రాప్‌లో పడాల్సిన అవసరం బీజేపీకి ఉంటుందా అని ప్రశ్నించారు విజయసా యిరెడ్డి. ఎన్నికల కోసం అన్ని పార్టీలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటాయని, విశాఖకు కచ్చితంగా పరిపాలన రాజధానిని తరలిస్తామని ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు.రెండేళ్ల కిందటే పరిపాలన రాజధానిగా కావాల్సిన ఆఫీస్‌లు గుర్తించామని, బాబు ప్యాకేజీతో సంబంధం లేకుండా రూ, 10,400 కోట్ల రెవెన్యూ లోటు సాధించామన్నారు. కేబినెట్ ఆమోదం తర్వాత పోలవరానికి నిధులు వస్తాయన్నారు.

# నేటినుంచి పవన్ వారాహి యాత్ర



అన్నవరం,జూన్13: జనసేన అధినేత పవన్ కళ్యాణ్వారాహి యాత్ర నేడు బుధవారం నుంచి ప్రారంభంకానుంది. సత్యదేవుని దర్శనంతో జనసేన వారాహి విజయ యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. వారాహి నుంచి పవన్ కళ్యాణ్ తొలి బహిరంగ సభ కత్తిపూడి కూడలిలో జరుగనుంది. ప్రతి నియోజకవర్గం లో వివిధ వర్గాల ప్రజలతో జనసేనాని సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రజల కష్టాలు.. బాధలు తెలుసుకొనేందుకు 'జనవాణి' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు అన్నవరం నుంచి నరసాపురం వరకూ

### అనవరంలో ప్రత్యేక పూజలు
### సాయంత్రం కత్తిపూడిలో బహిరంగ సభ
### షెడ్యూల్ విడుదల చేసిన జనసేన

వారాహి యాత్ర షెడ్యూల్ ఖరారైంది. ఇప్పటికే అన్నవరం, కత్తిపూడి ప్రాంతాల్లో జనసేన శ్రేణులు, నాయకులు ఎంతో ఉత్సహంతో ఏర్పాట్లు చేస్తున్నారు. కత్తిపూడి నుంచి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పలు నియోజకవర్గాల మీదుగా వారాహి యాత్ర సాగనుంది. పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, నరసాపురం నియోజకవర్గాల మీదుగా వారాహి భీమవరం చేరనుంది. ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రతినిధులను కలిసి వారితో చర్చించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలో 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజలు ఇచ్చే విజ్ఞాపనలు జనసేనాధిపతి స్వీకరించను న్నారు. వాటిని పరిశీలించి సంబంధిత శాఖలకు ప్రజల ఇబ్బందులు, సమస్యలు తెలియచేసి పరిష్కారం కోసం పార్టీ పక్షాన ముందుకు వెళ్లాలని నేతలకు ఇప్పటికే పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. యాత్ర దిగ్విజయానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్షులు, నాయకులతో చర్చ నిర్వహించి.. ఏడు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. వారాహి సభకు హాజరయ్యేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి సభ దగ్గర మెడికల్ టీంను ఏర్పాటు చేశారు. బుధవారం 14న వారాహి యాత్ర అన్నవరంలో పూజలు చేసుకునన అనంతరం యాత్రమొదలవుతుంది. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గం కత్తిపూడిలో బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. 16న పిఠాపురంలో వారాహి యాత్ర, సభ ఉంటుంది. 18న కాకినాడలో,20న ముమ్మిడివరంలో 21న అమలాపురంలో,22 న పి.గన్నవరం నియోజకవర్గం మీదుగా వారాహి యాత్ర సాగుతూ రాజోలు నియోజకవర్గం మలికిపురంలో సభ ఉంటుంది. 23న నరసాపురంలో వారాహి యాత్ర, సభ ఉంటాయి.

# సంపాదకీయం

బుధవారం 14-06-2023

## లేబర్ ఇంటెన్సివ్ నుంచి క్యాపిటల్ ఇంటెన్సివ్

అంతులేని నిరుద్యోగం, అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి బాటలో... ఏమిటి అంతర్యం. ఆసక్తితో దీనిగురించి పరిశీలన చేద్దాం. ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుంది అంటే ఆ దేశ శ్రామికశక్తి, వ్యవసాయరంగం నుంచి పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతూ, తలసరి ఆదాయం తద్వారా జీడీపీ వృద్ధి చెందుతుందని అర్థం. కానీ దీనికి విరుద్ధంగా భారతదేశంలో ప్రస్తుతం పారిశ్రామిక రంగాల నుంచి శ్రామికశక్తి, వ్యవసాయ రంగం వైపు పయనిస్తోంది.ప్రతీ సంవత్సరం నూతనంగా 1.2 కోట్ల మంది శ్రామిక జనాభాగా చేరుతున్నారు. వీరిలో కేవలం 55 లక్షల మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. 2021-22 లో ఉద్యోగం కోసం వెతుకుతున్న వారు సుమారు 10 మిలియన్ల మంది ఉండగా, కేవలం ఒక మిలియన్ వారికి మాత్రమే ఉపాధి లభిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగం నిర్మూలనకు కొన్ని చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో ఒకేషనల్ కోర్సులు అభివృద్ధి పరచాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. పెద్దపెద్ద పెట్టుబడి, మెషనరీ టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి చేసే రంగాలకు ప్రాధాన్యత తగ్గించి, లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్‌లకు ప్రాధాన్యత పెంచాలి. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నేటి విద్యా విధానం, సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నూతన టెక్నాలజీ అభివృద్ధి పరచాలి. ప్రభుత్వ విధానాలను సమీక్ష చేసుకుని, శ్రామిక శక్తి ద్వారా ఉత్పత్తి రంగాల్లో వస్తు ఉత్పత్తికి ప్రాధాన్యత పెంచాలి.సీఎంఐఈ, సీఈడీఏ నివేదికల ప్రకారం 2016-17 నుంచి 2021-22 మధ్య కాలంలో 5.2 కోట్ల నుంచి 2.7 కోట్ల మంది తయారీ (పారిశ్రామిక) రంగాల నుంచి తగ్గారు. అంటే దాదాపు 50% తగ్గుదల సంభవించింది. టెక్స్టైల్స్, బిల్డింగ్ నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో ఉపాధి క్షీణత ఎక్కువగా ఉంటుంది. 2016-17 నుంచి 2021-22 మధ్య సంవత్సరాల్లో ఒక్క టెక్స్టైల్స్ రంగంలోనే 1.2 కోట్లుగా ఉన్న శ్రామికుల సంఖ్య 55 లక్షలకు చేరింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే, 'లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్ నుంచి క్యాపిటల్ ఇంటెన్సివ్' వైపు భారత్ ఆర్థిక వ్యవస్థ పయనిస్తోంది. ఇది ప్రమాదకరమైన పరిస్థితి. కేవలం నూతన మెషినరీ, టెక్నాలజీ ద్వారా వస్తు ఉత్పత్తి చేస్తూ, పెద్ద పెద్ద పెట్టుబడిదారుల చేతిలో బడా పారిశ్రామిక సంస్థలు ఉండటంతో, శ్రామిక జనాభాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోయినా, వృద్ధి బాటలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోంది. దీంతో శ్రామిక జనాభా వ్యవసాయ రంగంలోకి వెనుదిరిగారు. అజీజ్ ప్రేమ్‌జీ నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగం ఆకాశాన్ని తాకుతుందని తెలిపింది. 2018 ఉత్తర ప్రదేశ్‌లో కేవలం ఐదవ తరగతి అర్హత కలిగిన 62 టెలిఫోన్ మెసెంజర్ పోస్టులకు 92,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు ఉన్నారు. అలాగే రైల్వే గ్యాంగ్ మెన్, పోర్టర్ వంటి 67,000 పోస్టులకు 1.9 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని హోటల్స్‌లో కేవలం 4వ తరగతి అర్హత కలిగిన వెయిటర్ వంటి పోస్టులకు కూడా వేల సంఖ్యలో డిగ్రీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవడం విస్మయం కలిగిస్తోంది. అంటే నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉందో కనపడుతుంది. గత యూపీఏ ప్రభుత్వం నుంచి నేడు ఎన్‌డీఏ ప్రభుత్వం వరకూ దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతూ వస్తోంది. మేక్ ఇన్ ఇండియా, పీఎం స్కీం వంటి పథకాలు ఎన్ని వచ్చినా, దేశంలో శ్రామిక జనాభాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడం లేదు. అయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ఉచితాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న క్రమంలో కొంతమేరకు ఉపశమనం కలుగుతోంది. దేశ సగటు కంటే మూడు రెట్లు అధికంగా వివిధ రాష్ట్రాల్లో నిరుద్యోగం పెరుగుతోంది.ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థాపించే పరిశ్రమలకు యువ జనాభాకు, శ్రామిక శక్తికి పెద్ద పీట వేయడం ద్వారా నిర్మాణాత్మక రీతిలో, శాశ్వత ప్రాతిపదికన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు. కేవలం సేవా రంగం, రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయం, అభివృద్ధి తాత్కాలికమే అని భావించాలి. ఇది గాలి బుడగ వంటిది. కాబట్టి ప్రజల జీవితాల్లో నిజమైన అభివృద్ధి అంటే వారి తలసరి ఆదాయం పెరుగుదల మాత్రమే. జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. ద్రవ్యోల్బణం తగ్గాలి. ధరలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అండగా కాకుండా, పేద మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే విధానాలకు అనుగుణంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టి, శాశ్వత ప్రాతిపదికన దేశం ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

# స్కూళ్లలో మళ్లీ చిన్నారుల సందడి



### పలుప్రాంతాల్లో పాఠశాలల ముస్తాబు
### పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని సమాచారం

హైదరాబాద్,జూన్13: వేసవి సెలవుల తర్వాత బడిగంట మోగింది. సోమవారం నుంచి స్కూళ్లు రీ ఓపెన్ కావడంతో పిల్లలు బడిబాట పట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లన్నీ తెరుచుకున్నాయి.వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి.కొత్త ఆశలు, క్రొంగొత్త ఆలోచనలతో నూతన విద్యా సంవత్సరంలోకి విద్యార్థులు అడుగు పెట్టారు. అందంగా ముస్తాబైన పాఠశాలలు పిల్లలకు స్వాగతం పలికాయి. తొలిరోజు ఉత్సాహంగా విద్యార్థులు బడిబాట పట్టారు. సెలవులకు స్వస్తి పలికిన విద్యార్థులు పేరెంట్స్‌కు టాటా చెబుతూ స్కూల్‌లో అడుగుపెట్టారు. సుమారు 60 లక్షల మంది విద్యార్థులు బడి బాట పట్టారు. వేసవి తీవ్రత ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో సెలవులు పొడిగిస్తారన్న ప్రచారం జరిగినా.. ఆ ఊహాగానాలకు విద్యాశాఖ తెరదించింది. 12వ తేదీ నుంచే యథావిధిగా పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని స్పష్టం చేసిన మేరకు స్కూళ్లు తెరుచుకున్నాయి. ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో 26లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రెసిడెన్షియల్, కస్తూరిబా బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్‌లో మరో 2.5 లక్షల మంది విద్యార్థులున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్లలో 32 లక్షల మంది విద్యార్థులున్నారు. మొత్తంగా 60 లక్షల మందికి పైగానే విద్యార్థులు పాఠశాలల బాట పట్టారు. ఈ విద్యా సంవత్సరంలో సకాలంలో స్కూళ్లు ప్రారంభమవుతుండటం గమనార్హం. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు-మన బడి' కార్యక్రమం కింద పాఠశాలల్లో సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచే సర్కారీ బడుల్లో 1నుంచి 8 తరగతులకు ఆంగ్ల బోధన మొదలవ్వనుంది. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠ్య పుస్తకాలను తెలుగు, ఇంగ్లిష్ రెండు మాధ్యమాల్లోనూ ఉండేలా సిద్ధం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న తరుణంలో ఇప్పటికీ పలు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. 2.10 కోట్ల పుస్తకాలు అవసరంకాగా.. ఇప్పటికీ అరకొర పుస్తకాలే ముద్రించినట్టు సమాచారం. ఈ నెలాఖరు నాటికి పుస్తకాలు అందుతాయని అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత సమస్యగానే ఉంది. బోధనేతర సిబ్బందీ సరిగా లేరు. 2019-20 విద్యా సంవత్సరంలో 21 వేల మంది విద్యా వలంటీర్ల సేవలు తీసుకున్నారు. కోవిడ్‌తో గత ఏడాది వీరి సేవలు నిలిపివేశారు. మళ్లీ వారిని తీసుకుంటే కొంత వరకు సమస్య తీరుతుందనే అభిప్రాయాలు వస్తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా ఈ సారి సర్కారి బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అంటున్నారు. ఎప్పటిలాగే ఈసారి కూడా పాఠ్యపుస్తలు లేకుండానే విద్యార్థులు బడులకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. సాధారణంగా ఏటా బడులు ప్రారంభమైన రెండు మూడు నెలల తర్వాత పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తుంటారు. విద్యార్థులకు ఈజీగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఉండేలా పుస్తకాలు ప్రింట్ చేయాలని విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయించింది. దీంతో ఈ సారి పాఠ్యపుస్తకాల పంపిణీ మరింత అలస్యం కానున్నట్లు చెబుతున్నారు. ఇక ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ప్రతిసారి వేసవి సెలవుల్లోనే పూర్తిచేయాలని అనుకుంటున్నా ఆచరణలో సాధ్యం కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని దశలవారీగా చేపడుతున్నామని, మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. ఫీజులు, బుక్స్, స్కూల్ యూనిఫాం, ట్రాన్స్ పోర్ట్ తో గత ఏడాదితో పోలిస్తే ఈ సారి 30 శాతం ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేరెంట్స్ అంటున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులను విపరీతంగా పెంచుతున్నా.. ప్రభుత్వం పట్టనట్టుగా ఉంటోందని ఇప్పటికే పేరెంట్స్ అసోసియేషన్లు మండిపడుతున్నాయి.

# మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

### అడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్ నిర్ణయాలు
### మహిళా లోకానికి కవిత శుభాకాంక్షలు



నిజామాబాద్,జూన్13:మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆడబిడ్డలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ఏ రాష్ట్రం చేయనన్ని పనులు తెలంగాణలో జరుగు తున్నాయని ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్ర అతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరుపుకుంటున్న మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళా లోకానికి కవిత శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ లక్ష్మితో ఇంటి పెద్దలా, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌తో ఇంటి డాక్టర్‌లా, కేసీఆర్ కిట్‌తో మేనమామలా, అమ్మఒడితో సంరక్షకుడిలా, ఆరోగ్య లక్ష్మితో ఆరోగ్య దాతగా, షీ టీమ్‌లతో రక్షకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్‌తో భరోసానిస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా నిలిచారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయ వ్యవస్థల్లో భాగస్వామ్యం చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. బిందెలతో నీటికోసం కిలోమీటర్ల దూరం నడవకుండా, ఇంటికే సురక్షిత నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచిన ఆపద్బాంధ వుడు కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ మహిళా లోకానికి అన్నగా, తమ్ముడిగా, మేనమామగా, ఇంటి పెద్దగా.. అన్నీ తానై ఆడబిడ్డకు ఏ ఆపదా రాకుండా కంటికి రెప్పలా కాపాడుతున్న మహిళా పక్షకపాతి మన కేసీఆర్ అని కవిత కొనియాడారు. ఈ దశాబ్దంలో మహిళా సంక్షేమంలో దేశంలో తెలంగాణ దరిదాపుల్లోకి కూడా మరే రాష్ట్రం రానంత రీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను రూపొందించి, దిగ్విజయంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.గత తొమ్మిది సంవత్సరాలలో 13,90,636 మంది బాలింతలు కేసీఆర్ కిట్ ద్వారా లబ్ది పొందారని, 6.84 లక్షల మంది గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు, 18,46,635 మంది మహిళలకు అమ్మ ఒడి పథకం అందించి స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేనంతగా, మహిళా సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించిందని వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో స్వరాష్ట్రంలో స్త్రీ జాతి సగర్వంగా, సంతోషంగా జీవించడం ఒక మహిళగా తనకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు అందిస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా

బీడి కార్మికులకు తెలంగాణలో మాత్రమే పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. 15, 85, 088 మంది వితంతువులకు నెలకు రూ. 2016 చొప్పున ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ. 20556.11 కోట్ల మేర పెన్షన్ రూపంలో అందించిందని, 143930 మంది ఒంటరి మహిళలకు రూ.1545.8 కోట్ల మేర పెన్షన్లు అందించిందని కవిత వివరించారు.

# పెళ్లయిన వ్యక్తితో ప్రేమాయణం

### చివరకు ఆత్మహత్యచేసుకున్న విద్యార్థి

గన్నవరం,జూన్13 : పెళ్లయిన వ్యక్తితో ప్రేమాయణం సాగించిన బిటెక్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగుచూసింది. కృష్ణా జిల్లా గన్నవరం పట్టణంలోని సినిమాహాళ్ల కూడలి సమీపంలో నివసిస్తున్న మొహమ్మద్ జాస్మిన్ (20) బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈమెకు గన్నవరానికి చెందిన ఎస్.కె.జబీబుల్లా అనే 27 ఏళ్ల వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతడికి పెళ్లయ్యింది. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జాస్మిన్, జబీబుల్లాల పరిచయం కాస్త ప్రేమగా మారింది. పెళ్లి అయినవాడితో తమ కూతురు ప్రేమలో ఉందన్న సంగతి తెలిసిన యువతి తల్లిదండ్రులు.. అతడిని చాలాసార్లు హెచ్చరించారు. ఇటీవల ఇల్లు మారిన జబీబుల్లా గత రెండు రోజులుగా జాస్మిన్ ఫోన్‌ను ఎత్తడంలేదని, ఇతర కారణాలతో విద్యార్థిని మనస్తాపానికి గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గత సోమవారం ఫ్యాన్‌కు ఉరేసుకుంది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆమెను చిన్న అవుటపల్లిలోని పిన్నమనేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జాస్మిన్ మృతి చెందింది. తమ కుమార్తె మృతికి జబీబుల్లా కారణమంటూ.. కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి జబీబుల్లాను చితకబాది పోలీసులకు అప్పగించారు. జబీబుల్లా తమ కుమార్తెను శారీరకంగా, మానసికంగా వేధించాడని జాస్మిన్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు జబీబుల్లాను అదుపులోకి తీసుకున్నారు. ఎంతో అల్లారుముద్దుగా తమ కుమార్తెను పెంచుకున్నామని.. ఇంత ఘోరం జరిగిపోయిందంటూ.. జాస్మిన్ తల్లిదండ్రులు భోరున విలపించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ కనకారావు తెలిపారు.

# రాష్ట్రాన్ని దివాళా తీసి డంబాచారాలు

### కెసిఆర్ పై షబ్బీర్ విమర్శలు

నిజామాబాద్,జూన్13: దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ డబ్బా కొట్టుకుంటోందని, రాష్ట్రాన్ని పట్టించుకోకుండా దేశంలో ఏదో వెలగబెట్టాలని ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని మాజీమంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. ధనిక రాష్ట్రాన్నిఅప్పులు పాలుచేశారని విమర్శించారు. రాష్ట్రంలో సంపద పెంచుతున్నామని చెప్పి టీఆర్ఎస్ ప్రభుత్వం రూ.నాలుగున్నర లక్షల కోట్లు అప్పులుచేసి ప్రజలపై భారం మోపిందన్నారు. ప్రజలను మోసం చేయడంలో మోదీ, కేసీఆర్ దొందూ దొందే అన్నారు. తెలంగాణలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, తెచ్చేది రైతు రాజ్యమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. వందకు వంద శాతం రైతు డిక్లరేషన అమలు చేస్తామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషనను కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వందకు వందశాతం అమలు చేస్తామని తెలిపారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదుకుంటామని తెలిపారు. వరికి ఇస్తున్న మద్దతు ధరకు అదనంగా వెయ్యి రూపాయల బోనస్ ఇస్తామని వెల్లడించారు. పత్తి, మిర్చి, పెసర, మినము ఇతర పంటలకు బోనస్ ఇవ్వడంతోపాటు నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకు వస్తా మని, నిందితులు ఎవరైనా వదిలిపెట్టకుండా శిక్షిస్తామని తెలిపారు.వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేస్తామన్నారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ.15వేలు బ్యాంకు ఖాతాలో జమచేస్తామని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతుకూలీలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.

# భట్టిది ఉత్తుత్తి పాదయాత్ర

### పార్టీలనే ఏకాభిప్రాయం లేదు
### మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శలు

నల్లగొండ,జూన్13): భట్టి విక్రమార్క పాదయాత్రను ప్రజలు పట్టించుకోవడం లేదని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. భట్టి రోజుకు మూడు కిలోమీటర్లు నడుస్తున్నారని.. అసలు ఇదేమీ పాదయాత్ర అని ప్రశ్నించారు .సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రపై గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఘర్షణ, అంతర్గత సమస్యలు లేకుండా భట్టి పాదయాత్ర జరగడం లేదని.. ఆయనది కలహాల పాదయాత్ర అని విమర్శించారు. భట్టి పాదయాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకుంటున్నారని అన్నారు. నల్లగొండ జిల్లాపై భట్టి విక్రమార్కకు అవగాహన లేదని అన్నారు. జలయజ్ఞం పేరుతో కాంగ్రెస్ మొదలుపెట్టిన ప్రాజెక్టులను సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో పూర్తి చేసి నీళ్లు అందిస్తున్నారని తెలిపారు. భట్టి పాదయాత్ర నల్లగొండ దాటేది లేదని ఎద్దేవా చేశారు. అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాంగ్రెస్ నేతల పని అని విమర్శించారు. బీజేపీ అభివృద్ధి నిరోధకులు అని.. అభివృద్ధిని చూసి బీజేపీ నేతలు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఇక తాను బీఆర్ఎస్‌లోకి ఎందుకు వచ్చాననేది కూడా ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. చంద్రబాబు ఎంపీ టికెట్ ఇవ్వనందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలు చూడలేక బీఆర్ఎస్‌లోకి వెళ్లానని స్పష్టం చేశారు.





# సాగు చట్టాల ఆందోళనలు విస్తరించకుండా చర్యలు

### ట్విట్టర్ ఆరోపణలే నిదర్శనమన్న తికాయత్

న్యూఢిల్లీ,జూన్13(: సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేపట్టిన సమయంలో భారత ప్రభుత్వం తమపై వత్తిడి తెచ్చినట్లు ట్విట్టర్ సంస్థ మాజీ సీఈవో జాక్ డార్సీ ఆరోపణలు చేసారు. దీనిపై రైతు ఉద్యమ నేత రాకేశ్ టికాయత్ స్పందించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో రైతు ఉద్యమం గురించి ఎక్కువ ప్రచారం జరగలేదన్నారు. ఆశించిన స్థాయిలో సమాచార వ్యాప్తి జరగలేదన్నారు. సర్కార్ తమ స్థాయిలో రైతు ఉద్యమాన్ని అడ్డుకున్నట్లు టికాయత్ తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్ లో కమెడియన్ హరి

తిరుపతి, జూన్ 12, జబర్దస్త్ కామెడీ షోలో కమెడియన్ గా కనిపించే హరి అనే వ్యక్తి ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో ఇరుక్కున్నాడు. చిత్తూరు జిల్లా పుంగనూరులో రూ.60 లక్షల విలువైన ఎర్రచందనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ తరలింపు వ్యవహారంతో హరికి సంబంధం ఉందని పోలీసులు చెబుతున్నారు. పరారీలో ఉన్న జబర్దస్ హరి కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఇతనిపై ఇప్పటికే అనేక కేసులు ఉన్నట్లుగా పోలీసులు చెబుతున్నారు.శేషాచలం అటవీ ప్రాంతంలో మాత్రమే లభ్యమయ్యే ఎర్రచందనంను విదేశాలకు అక్రమంగా తరలించి కొందరు కోట్లు గడిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నా ఎర్రచందనం స్మగ్లర్స్ మాత్రం సరికొత్త ప్రణాళికతో విచ్చలవిడిగా స్మగ్లింగ్ చేస్తున్నారు. తాజాగా ఎర్రచందనం అక్రమ రవాణాలో జబర్దస్త్ కామెడియన్ హరి హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కమెడియన్ హరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అసలు జబర్దస్త్ హరి ఎర్రచందనంను ఎక్కడికి తరలించేవాడో పోలీసులు తెలిపారు.పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. పుంగనూరు పోలీసులకు వచ్చిన రహస్య సమాచారం మేరకు పుంగనూరు శివారు ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఐతే పోలీసులను చూసి రెండు వాహనాలు తప్పించుకునేందుకు ప్రయత్నం చేయగా, గమనించిన పోలీసులు ఆ రెండు వాహనాలను అడ్డగించి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఓ వాహనం డ్రైవర్ పోలీసుల కన్ను కప్పి పరార్ కాగా, మరో వాహనం డ్రైవర్ కిషోర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు వాహనాలను తనిఖీ చేయగా దాదాపు అరవై లక్షల విలువ గల పంతొమ్మిది ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలను సీజ్ చేశారు.పోలీసుల అదుపులో ఉన్న కిషోర్ ను విచారించగా ఎర్రచందనం అక్రమంగా భాకరాపేట అటవీ ప్రాంతంలో సేకరించి అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు సమీపంలోని కటిగనహళ్ళి గ్రామంకు తరలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఎర్రచందనం అక్రమ రవాణాలో జబర్దస్త్ ఆర్టిస్ట్ హరి ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐతే పోలీసులు పరార్ ఐనా ఎర్రచందనం స్మగ్లర్, ప్రధాన సూత్రధారి జబర్దస్త్ కమెడియన్ హరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జబర్దస్త్ కమెడియన్ హరిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసుల వద్ద రెండు కేసుల్లో నిందుతుడిగా ఉండగా, కాణిపాకం పోలీసు స్టేషను పరిధిలో ఒక్క కేసు, ఏర్పేడు పోలీసు స్టేషను పరిధిలో ఒక్క కేసులో నిందుతుడిగా ఉన్నట్లు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి వెల్లడించారు.గతంలో కూడా హరి పేరు స్మగ్లింగ్ విషయంలో తెరపైకి వచ్చింది. 2021 మే నెలలో చిత్తూరు జిల్లా భాకరాపేట సమీపంలోని చీకిమానుకోన అటవీప్రాంతంలో రెడ్ శాండల్ స్మగ్లింగ్ అవుతుందన్న సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది దాడులకు దిగారు. ఎనిమిది మంది స్మగ్లర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో జబర్దస్త్ హరి అక్కడి నుంచి తప్పించుకున్నాడు. హరికి పలువురు స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పట్లో చీకిమానుకోన అటవీప్రాంతంలో పట్టుబడ్డ స్మగ్లర్ల నుంచి రెండు నాటు తుపాకులతో పాటు మూడు లక్షల రూపాయలు విలువ చేసే ఎర్రచందనం దుంగలను పోలీసులు సీజ్ చేశారు.

# వర్కింగ్ కాపిటల్ కోసం ఆస్తుల అమ్మకం

విశాఖపట్టణం, జూన్ 12,వాహనం నడవాలంటే ఇంధనం కావాలి..మనిషి బతకాలంటే అన్నం తినాలి.. ఒక కర్మాగారం నిర్వహించాలంటే నిధులు కావాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కదానికి కావాల్సింది దొరక్కపోయినా ఆ బండి ఆగిపోతుంది. ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిస్థితి అదే.. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన స్టీల్ ప్లాంట్.. రోజురోజుకూ దయనీయ స్థితికి చేరుకుంటోంది. తాను బతకడం కోసం..తన ఆస్తులను తానే అమ్ముకుంటున్న దైన్యస్థితికి చేరుకుంది.. స్టీల్‌ప్లాంట్ ఆస్తులు అమ్మబడును అని నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. అందులో పని చేసే ఏ కార్మికుడూ..తల్లిలాంటి స్టీల్‌ప్లాంట్‌కు ఈ పరిస్థితి వస్తుందని ఏనాడు అనుకుని ఉండడు. కానీ కాలం ఎవరి చేతుల్లో ఉండదు కదా..వర్కింగ్ క్యాపిటల్ కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్తులను అమ్మకానికి పెడుతోంది. కర్మాగారం మనుగడ కోసం నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. ఇందుకోసం గతంలో విడుదల చేసిన ప్రకటనలు ఎలాంటి ఫలితాలనివ్వలేదు. అందుకే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వం మూలధన వ్యయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమధ్య చెప్పినా..అది ఆచరణ లో కార్యరూపం దాల్చలేదు. దీంతో ప్లాంట్ మరో దారి చూసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది., స్టీల్ ప్లాంట్ బయట నిరర్ధకంగా ఉన్న ఆస్తుల అమ్మకానికి రంగం సిద్ధం చేసుకుంటోంది యాజమాన్యం.విశాఖ నగరంలో స్టీల్ ప్లాంట్ కు ఉన్న 25 ఎకరాల్లోని 588 క్వార్టర్స్, 84 ఇళ్ల విక్రయానికి తాజాగా ప్రకటన జారీ చేసింది. ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు పది రోజుల్లో సంప్రదించాలని స్పష్టం చేసింది. పూర్తి స్థాయి ప్లాంట్ నిర్వహణ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకునేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం చెబుతోంది.. మరి సేల్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా.. మళ్లీ నాటి వెలుగులు కర్మాగారంలో చూడగలమా..!

# జగన్ వ్యూహాత్మక మౌనం

విజయవాడ, జూన్ 13, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, కేంద్రంలో ఉన్న బీజేపీ అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇప్పటి వరకూ అందరికీ ఓ గట్టి నమ్మకం ఉంది. వైఎస్ఆర్‌సీపీ ఎలాంటి విషయాల్లోనూ కేంద్రానికి ఎదురు చెప్పకపోవడమే కాదు.. లఏ విషయంలోనూ కేంద్రాన్ని ప్రశ్నించిన సందర్భం కూడా లేదు. పైగా పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం వంటి విషయాల్లో బీజేపీ తరపున వకాల్తా పుచ్చుకుని ఇతర పార్టీలకు సీఎం జగన్ నీతులు కూడా చెప్పారు. అలాంటి సహకారం అందిస్తున్నా.. బీజేపీ అగ్రనేతలు మాత్రం జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తిరుపతిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సీఎం జగన్ పాలనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పాలనా వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేశారు. పాలన అంతా స్కాములమయ మేనన్నారు. ఆదివారం అమిత్ షా మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ సిగ్గుపడాలని కూడా అన్నారు. నిజానికి బీజేపీ ఏర్పాటు చేసుకుని జన సంపర్క్ అభియాన్ సభలు.. అంటే నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలనా విజయాలపై ప్రచారం చేయడానికే. కానీ ఏపీలో .. ప్రత్యేకంగా అప్రకటిత మిత్రుడిగా ఉన్న జగన్ ను టార్గెట్ చేయడంతో వైసీపీ స్పందనేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ అగ్రనేతల విమర్శల తర్వాత సీఎం జగన్ క్రోసూరు సభలో పాల్గొన్నారు. తన సర్కార్ పై ఘాటు ఆరోపణలు చేసిన బీజేపీ అగ్రనేతలకు జగన్ గట్టిగా కౌంటర్ ఇస్తారని చాలా మంది అనుకున్నారు. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. తనకు బీజేపీ అండగా ఉండకపోవచ్చని మాత్రం చెప్పుకున్నారు. ఇప్పటి వరకూ బీజేపీ అండగా ఉందని.. ఇక ముందు ఉండకపోవచ్చన్న అర్థంలో మాట్లాడారు కానీ.. నేరుగా బీజేపీపై ఎటాక్ చేయాలని అనుకోలేదు. అందుకే మళ్లీ టీడీపీనే టార్గెట్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పల్లెత్తు మాట అనకపోయినా.. పార్టీ నేతలతో మాత్రం ఆయనపై విరుచుకుపడేలా కొంత మందికి పర్మిషన్ ఇచ్చారు. బయట నుంచి ఎవరి వచ్చి టీడీపీని పొడిగినా.. వైసీపీని విమర్శిం చినా.. పేర్ని నాని, కొడాలి నాని ఇద్దరికీ కౌంటర్ ఇవ్వాలనే సిగ్నల్స్ వెళ్తాయి. ఈ సారి కూడా వారిద్దరూ రంగంలోకి దిగారు. పేర్ని నాని పార్టీ ఆఫీసులో కూర్చుని జేపీ నడ్డాపై తీవ్రమైన విమర్శలు చేశారు. కొడాలి నాని కొన్ని మీడియా చానళ్లతో జేపీ నడ్డాపై అభ్యంతరక వ్యాఖ్యలు చేశారు. వీటిపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాపై కూడా వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ .. టీడీపీ ట్రాప్ లో పడిందన్నారు. అయితే జగన్ స్పందించకపోడంతో..దిగువస్థాయి నేతలు ఏం మాట్లాడినా.. ప్రజల్లో కి వెళ్లజం లేదు. బీజేపీ అగ్రనేతల ఆరోపణలపై స్పందించడానికి జగన్ సిద్ధంగా లేకపోవడంతో.. కేసుల భయమేనని టీడీపీ నేతలు విమర్శి స్తున్నారు. వారు చేసిన ఆరోపణల్ని అంగీకరిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.

# దోస్త్... మేరా దోస్త్....

నెల్లూరు, జూన్ 13, నెల్లూరు రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నెల్లూరు జిల్లాలో వైసీపీ బహిష్కృత ముగ్గురు ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నిన్న మొన్నటి వరకు ఉప్పునిప్పుగా ఉన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ అబ్దుల్ అజీజ్ ఇప్పుడు ఒక్కటయ్యారు. అబ్దుల్ అజీజ్ ని కోటంరెడ్డి పరామర్శించడంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరినట్టేనని తెలుస్తోంది. అబ్దుల్ అజీజ్ రాజకీం వైసీపీనుంచే మొదలైంది. గతంలో ఆయన వైసీపీ తరపున నెల్లూరు నగర మేయర్ గా ఎంపికయ్యారు. ఆయన విజయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ పాత్ర చాలా ఎక్కువ. అయితే గెలిచీ గెలవగానే అజీజ్ ప్లేటు ఫిరాయించారు. టీడీపీలోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఎమ్మెల్యేలు అనిల్, కోటంరెడ్డి.. అజీజ్ తో విభేదించారు. పార్టీ మారిన నాయకుడంటూ చాలాసార్లు దెప్పిపొడిచారు. కాలక్రమంలో ఇప్పుడు కోటంరెడ్డి కూడా వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చారు. అయితే టీడీపీ రూరల్ టికెట్ విషయంలో వీరిద్దరి మధ్య పోటీ ఉంది. కోటంరెడ్డిని టీడీపీలో చేర్చుకోవద్దంటూ అజీజ్ వర్గం గొడవ చేస్తోంది కూడా. కానీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి నెల్లూరు రూరల్ టీడీపీ టికెట్ ఖాయమంటూ ఇటీవల సంకేతాలు వెలువడ్డాయి. దీంతో అజీజ్ అనివార్యంగా పోటీనుంచి తప్పుకోవాల్సి వస్తోంది. ఈ దశలో వీరిద్దరూ చేతులు కలపడం టీడీపీ వర్గాల్లో సంతోషం నింపింది. అనారోగ్య కారణంగా నెల్లూరు నగరంలోని హరనాధపురం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు రూరల్

## అజీజ్ తో కోటంరెడ్డి చర్చలు

నియోజకవర్గ టీడీపీఇన్ చార్జి అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రం లోకి రావాలనిఆకాంక్షించారు.అబ్దుల్ అజీజ్ టీడీపీనెల్లూరుపార్లమెంట్ అధ్యక్షుడిగా, రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ గా ఉండడం, వైసీపీ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వీరి మధ్య కొంతకాలం మాటలు కూడా కరువైన పరిస్థితి. అయితే ఇటీవల రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార వైసీపీకి దూరంగా జరిగితెలుగుదేశంపార్టీలో చేరబోతున్ననేపథ్యంలోఇద్దరికలయిక అనివార్యమైంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గట్టిపోటీ ఎదురైనా, శ్రీధర్ రెడ్డి చివరకు విజేతగా నిలిచారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దగ్గరవడంతో వైసీపీ క్రమంగా బలహీనపడింది. రూరల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లలో మెజార్టీ వర్గం కోటంరెడ్డికి సన్నిహితంగా ఉంటోంది. కొంతమంది ఎంపీ ఆదాల వైపు వెళ్లినా ఎన్నికలనాటికి కోటంరెడ్డి దగ్గరకు వచ్చేస్తారని తెలుస్తోంది. ఈ దశలో 2024 ఎన్నికలనాటికి నెల్లూరు రూరల్ లో టీడీపీ మరింత బలోపేతమవుతుందని అర్థమవుతోంది. శత్రువులుగా ఉన్న కోటంరెడ్డి, అబ్దుల్ అజీజ్ కూడా ఒక్కటవడంతో నెల్లూరు రూరల్ లో టీడీపీ విజయం ఖాయమని అంటున్నారు. నెల్లూరు రూరల్ టికెట్ కోటంరెడ్డికి ఇస్తే, అసంతృప్త అజీజ్ ని అధిష్టానం ఎలా బుజ్జగిస్తుందో చూడాలి.

# మాజీ మంత్రుల భేటీ కాపు...మంత్రాంగమా

విజయవాడ, జూన్ 13,తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, పొంగూరు నారాయణలు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బోళా శంకర్ సినిమా షూటింగ్ సెట్‌లో ఈ సమావేశం జరిగినట్లుగా తెలుస్తోంది. గంటా శ్రీనివాసరావు, చిరంజీవి మంచి మిత్రులు, అలాగే గంటా శ్రీనివాసరావు, పొంగూరు నారాయణలు వియ్యంకులు. వీరిద్దరూ కలిసి చిరంజీవి కలవడంతో తమ కుటుంబంలో ఏదో శుభకార్యానికి అహ్వానించేందుకు కలిసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సమావేశం పూర్తిగా ప్రైవేటు వ్యవహారం కావడంతో వివరాలు బయటకు చెప్పలేదు.గంటా శ్రీనివాసరావు, పొంగురూ నారాయణలు గత ప్రభుత్వంలో మంత్రులగా పని చేశారు. కానీ టీడీపీ ఓడిపోయిన తర్వాత ఇద్దరూ సైలెంట్ అయ్యారు. పొంగూరు నారాయణపై ప్రభుత్వం పలు రకాల కేసులు పెట్టింది. అయిన న్యాయపోరాటం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచి మరోసారి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. గంటా శ్రీనివాసరావు ఇటీవలి కాలంలో టీడీపీలో యాక్టివ్ అయ్యారు. లోకేష్ పాదయాత్ర .. ఇతర అంశాల్లో తరచూ స్పందిస్తున్నారు. ప్రభుత్వాన్నీ విమర్శిస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వారిద్దరూ కలిసి చిరంజీవితో భేటీ కావడం సహజంగానే రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత.. చిరంజీవి మెల్లగా రాజకీయాలకు దూరమయ్యారు. రాజ్యసభ సభ్యత్వం ముగిసిన తర్వాత తాను ఇక క్రియాశీలక రాజకీయాలకు దూరమని ప్రకటించారు. ఆయనను తమ పార్టీలో చేర్చుకునేందుకు భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయినప్పటికి ఆయన మాత్రం తాను రాజకీయాలకు పూర్తిగా విరామం ప్రకటించేనని నిర్మోహమాటంగాప్రకటించారు. రాజకీయ కార్యక్రమాలకూ దూరంగా ఉంటున్నారు.రాజకీయ ప్రకటనలు కూడా చేయడం లేదు. అందుకే.. ఇప్పుడు గంటా శ్రీనివాసరావు, నారాయణలతో జరిగిన భేటీలోనూ రాజకీయం లేదని చెబుతున్నారు. గంటా శ్రీనివాసరావు చాలా తరచుగా చిరంజీవిని కలుస్తూ ఉంటారు. అలా కలిసినప్పుడల్లా రాజకీయ కలయికేనని మీడియాలో ప్రచారం జరుగుతూ ఉంటుంది. కానీ ఎప్పుడూ చిరంజీవి రాజకీయాల ప్రస్తావన తీసుకు రాలేదు. నిజానికి పవన్ కల్యాణ్ కూడా.. చిరంజీవి మద్దతు తమకు ఉంటుందని చెబుతారు కానీ.. నేరుగా తమ పార్టీ ప్రచారానికి వస్తారని ఎప్పుడూ చెప్పలేదు. మధ్యలో వైఎస్ఆర్‌సీపీ కూడా చిరంజీవికి రాజ్యసభ సీటు ఆఫర్ చేశారని చెప్పుకున్నారు. కానీ అన్నీ

# విద్యుత్ ఉత్పత్తిలో జెన్ కో ముందడుగు


విజయవాడ, జూన్ 13, విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్ కో మరో ముందడుగు వేసింది. ఎన్టీటీపీఎస్ లో 800 మెగావాట్ల 8వ యూనిట్ విజయవంతంగా గ్రిడ్ కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు నిరంతరం నాణ్యమైన, తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను సరఫరా చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ మరో ముందడుగు వేసింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్లో స్టేజ్-5 కింద 800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించిన 8వ యూనిట్‌ను విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు. ఈ యూనిట్ బాయిలర్ సూపర్ క్రిటికల్ సాంకేతికత, శక్తి సామర్థ్య టర్బైన్, జనరేటర్‌తో 80 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. నీటిని ఆదా చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. యూనిట్‌ను పూర్తి లోడ్‌తో నడపడానికి రోజుకు దాదాపు 9500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరమవుతుంది. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే బూడిద వృథా అవ్వకుండా వంద శాతం వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లో కూడా 800 మెగావాట్ల యూనిట్-3 వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించారు. ఎన్‌టీటీపీఎస్‌లో కొత్త యూనిట్ ట్రయల్ ఆపరేషన్‌తో ఏపీ జెన్‌కో థర్మల్ ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం 8,789 మెగావాట్లకు చేరుకుంది. ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో రెండు 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్లు ఏపీలోనే ప్రారంభమవ్వడం విశేషమని జెన్ కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర గ్రిడ్‌కు ఏపీ జెన్‌కో రోజూ 102 నుంచి 105 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. ఇది మొత్తం వినియోగంలో దాదాపు 40 నుంచి 45 శాతంగా ఉందన్నారు.ఈ కొత్త యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని వచ్చే నెల చివరికల్లా మొదలయ్యేలా చూడాలని ఏపీ జెన్‌కో, బీహెచ్‌ఈఎల్, బీజీఆర్ ప్రతినిధులకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. గ్రిడ్ అనుసంధానం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు నిల్వలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన విద్యుత్ ఉత్పత్తిని సాధించాలన్నారు. విద్యుత్ రంగానికి సీఎం వైఎస్ జగన్, ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు. అత్యుత్తమ విధానాలు అవలంభించడానికి, కర్బన ఉద్గారాలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో, అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ నిర్వహణలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# ఎన్డీయే బలపరిచే పనిలో అమిత్ షా



విజయవాడ, జూన్ 13, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అస్పష్టత ఉంది. అందరు చూపు బీజేపీ వైపే ఉంది. బీజేపీ ఓటు బ్యాంక్ ఉపయోగపడుతుందని ఎవరూ అనుకోవడం లేదు కానీ.. ఆ పార్టీ తల్చుకుంటే ఎన్నికల్ని ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించగలదని.. అదే ఫలితాలకు కీలకమని ఎక్కువ మంది నమ్ముతున్నారు. అందుకే ఆ పార్టీ ఎటు వైపు మొగ్గుతుందన్నది కీలకంగా మారింది. ఇలాంటి సమయంలో ఏపీకి వచ్చిన జేపీ నడ్డా, అమిత్ షా అధికార పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. అమిత్ షా ..త ఎన్డీఏకు ఏపీలో 20 సీట్లు ఇవ్వాలని ప్రజల్ని కోరారు. అక్కడే బీజేపీ అగ్రనేత ఏపీలో పొత్తులపై హింట్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో పొత్తులపై అమిత్ షా విశాఖలో పరోక్షంగా సంకేతాలు ఇచ్చి వెళ్లారని భావిస్తున్నారు. విశాఖలో నిర్వహించిన జన సంపర్క అభియాన్ బహిరంగసభలో మాట్లాడిన ఆయన? ఎన్డీఏ పక్షాలకు ఇరవై సీట్లను ఇవ్వాలని ప్రజలను కోరారు. మామూలుగా ఒంటరిగా పోటీ చేయాలనుకుంటే ? బీజేపీకి ఇరవై సీట్లు ఇవ్వాలని కోరేవారు. అయితే ఎన్డీఏ అని ప్రత్యేకంగా చెప్పడంతో కొత్త పొత్తులపై అమిత్ షా సంకేతాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. నిజానికి ఇప్పటికీ బీజేపీతో జనసేన పొత్తు అధికారికంగా ఉంది. రెండుపార్టీలు పొత్తులో ఉన్నామని చెప్పుకుంటున్నాయి. కానీ ఎవరూ కలవడం లేదు. రాష్ట్ర బీజేపీ నేతల తీరుపై పవన్ అసంతృప్తిగా ఉన్నారు. వారితో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. అందుకే పొత్తులోనే ఉన్నా ఎవరి రాజకీయం వారు చేస్తున్నారు. అమిత్ షా కూడా ఎన్డీఏ అన్నారు కానీ బీజేపీ, జనసేన కూటమికి అనలేదు. అసలు జనసేన ప్రస్తావన తీసుకు రాలేదు. పార్టీలను తీసుకు రావాలని అమిత్ , ఎట్టి వెళ్లిపోయిన పార్టీలను మళ్లీ ఆహ్వానిస్తున్నారని అంటున్నారు. వ్యవసాయ చట్టాల కు వ్యతిరేకంగా కూటమి నుంచి వెళ్లిపోయిన అకాలీ దళ్ మళ్లీ బీజేపీతో జత కట్టేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణాది నుంచి టీడీపీ, జేడీఎస్ వంటి పార్టీలను ఆహ్వానిస్తున్నట్లుగా చెబుతున్నారు. మొత్తంగా ఏపీలో ఎన్డీఏ ప్రస్తావన తీసుకు రావడంతో బీజేపీ కొత్త పొత్తుల గురించి విస్తృత ప్రచారం జరుగుతున్నట్లుగా రాబోయే రోజుల్లో కొత్త పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.గతంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత .. వైఎస్ఆర్‌సీపీ ఎన్డీఏలో చేరేందుకు అంగీకారం తెలిపిందన్న ప్రచారం జరిగింది.


# నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం




ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్తం విలువని తెలపాలనే ఉద్దేశంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్14న నిర్వహిస్తున్నారు. 1901లో ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ విజేత కార్ల్ లాండ్‌స్టీనర్ మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు. దీంతో ఆయన జయంతి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని 2004లో అన్ని దేశాల్లో నిర్వహించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. అయితే రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు. 18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులు. కనీసం రక్తదాతల శరీర బరువు 50 కిలోలు ఉండాలి. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారు. 'ఓ' గ్రూప్‌రక్తం కలిగిన వారిని విశ్వదాత అని, 'ఏబీ'. గ్రూపుల రక్తం కలిగినవారిని విశ్వగ్రహీత అని అంటారు. రక్తదానం చేస్తే బలహీనపడి, నీరసించిపోతారు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత ఎటువంటి బలహీనత సంభవించదు. ఎప్పటిలా ఆరోగ్యంగా ఉంటారు. శ్రమతో కూడిన కష్టమైన పనులు చేసుకునేవారు ఇంతకుముందులా పనిచేసుకోలేరు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు. రక్తదానం చేసే సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుంది అని ఒక అపోహ ఉంది కానీ రక్తదానం సమయంలో ప్రత్యేకమైన సూది గుచ్చేటప్పుడు

కలిగే చిన్నపాటి నొప్పి తప్పించి ఎటువంటి తీవ్రమైన నొప్పి ఉండదు. రక్తదానం వల్ల ఎయిడ్స్ సంక్రమించవచ్చు అని ఒక అపోహ ఉంది. వాస్తవానికి రక్తదానం పూర్తి శాస్త్రీయమైన, సురక్షితమైన పద్ధతులలో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశంలేని విధంగా జరుగుతుంది.

# అంతర్జాతీయ విప్లవ కెరటం చేగువేరా



## -నేడు ఆయన జయంతి

క్యూబా సోషలిస్టు విప్లవంలో తరతరాలుగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు చేగు వేరా. సామ్రాజ్య వాదానికి సింహస్వప్నంగా నిలిచాడు. అందుకే గొప్ప విప్లవకారుడయ్యాడు. 1928లో జూన్ 14న అర్జెంటీనాలో రోసిరోలో జన్మించాడు. ఇంజనీరింగ్ విద్య చదువుతున్నప్పుడు వ్యాధిగ్రస్తుల బాధలను చూసి చలించిపోయిన చేగువేరా ఇంజనీరింగ్ విద్యని మధ్యలో నిలిపివేసి బ్యూనస్ ఎయిర్స్‌లో వైద్యవిద్య అభ్యసించాడు. చదువు పూర్తయ్యాక లాటిన్ అమెరికా అంతటా పర్యటించాడు. ఉత్తర అమెరికాలో రైతులు, బొగ్గుగని కార్మికులు పీడిత తాడిత ప్రజల దుర్భరమైన జీవితాలను, నరకయాతన చూసి చలించిపోయాడు. అమెరికా సిఐఎ ప్రోద్బలంతో జాకబ్ అర్బంజ్ ప్రభుత్వాన్ని కూల దోసిన తీరు చేగువేరా ప్రత్యక్షంగా కళ్ళారా చూసాడు. మెక్సికో వెళ్లి నియంత బాటిస్టాను కూలదోసేందుకై పోరాడుతున్న క్యూబా విప్లవకారులతో అక్కడే పరిచయాలు పెంచుకున్నాడు. 1955 జూలైలో చేగువేరా ఫీడల్ కాస్ట్రోను కలుసుకున్నాడు. కాస్ట్రో వ్యక్తిత్వం ఆయనకు ఎంతో నచ్చింది. వారితో పాటు పోరాటంలో చేరాడు. క్యూబన్ లు అతనికి 'చే' అని పేరు పెట్టారు. అర్జెంటీనాలో ఆత్మీయులను ప్రేమగా పిలిచే పేరు అది. 1955 ఆగస్టు 19న చేగువేరా హిల్డా గజ్‌యా అనే ఆర్థికవేత్తను వివాహం చేసుకున్నాడు. చేగువేరా క్యూబా విప్లవకారులతో కలిసి విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1958 డిసెంబర్ చివరకు తిరుగుబాటు సేనలు శాంతా క్లారా పోరాటంలో విజయం సాధించారు. ఇది గొప్ప మలుపు తిప్పింది. 1959 జనవరి ఒకటవ తేదీన క్యూబా దేశంలో నూతన సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. చేగువేరా క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల గల గొప్ప సిద్ధాంతకర్త. ఆస్తమా అనునిత్యం వేధిస్తున్నా విప్లవోద్యమంలో వెనకడుగు వేయలేదు. 1959 క్యూబా విప్లవ అనంతరం చేగువేరా క్యూబా ప్రభుత్వంలో అనేకమైన కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించాడు. 1959 జనవరి రెండు న కాస్ట్రో గువేరా ను మిలిటరీ కమాండర్ ను చేశాడు .చీఫ్ ఎక్సి క్యూషనర్ అయిన కాస్ట్రో కు కమ్యూనిజాన్ని బోధించాడు. సైనికులకు చదువు చెప్పాడు .1959 ఫిబ్రవరి ఏడున కాస్ట్రో చేగువేరా కు పౌరసత్వం ప్రదానం చేశాడు .అంతే కాదు డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్ర రియన్ రీ ఫామ్స్ అనే పదవి నిచ్చాడు. ఆ తర్వాతా క్యూబా జాతీయ బాంక్ కు అధ్యక్షుడిని చేశాడు .వెంటనే తన మంత్రి వర్గం లో పరిశ్రమల మంత్రి గా తీసుకొన్నాడు. దీనితో బాటు క్యూబా ఆర్ధిక శాఖ కు ఇంచార్జి నీ చేశాడు .క్యూబా లో చెరుకు బాగా పండుతుంది క్యూబా ను "షుగర్ బౌల్ "అంటారు. చెరకు మీదే క్యూబా ఆర్ధికం గా ఆధార పడింది. ఇది అదను గా చేసుకొని అమెరికా పెత్తనం చేస్తోండి. దేశం లో అమెరికా ధనంనం ఎక్కు వై ప్రభావం చూపిస్తోంది. అందుకని రష్యాతో ఒప్పందం కుదిర్చి రష్యాకు పంచ దార ను ఎగుమతి చేయించాడు. వాళ్ళ పెత్తనమూ ఎక్కు వై పోయింది.1959 జూన్ లో చేగువేరా చైనా కు డిప్లొమాటిక్ యాత్ర చేశాడు అధికారికంగా ఆసియా యూరప్ ,ఆఫ్రికా దేశాలలో పర్యటించాడు. 1965 తరువాత క్యూబా కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. 1965లో ఆఫ్రికా వెళ్లి కాంగోలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. కాంగోలో పాట్రిస్‌లు ముంబా నాయకత్వాన ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పడితే అమెరికా దాన్నికూలదోసి ఆయనను హత్య చేయించింది. 1966 నవంబర్‌లో మారువేషంలో ఐరోపా మీదుగా బొలీవియా బయలుదేరి వెళ్లాడు. బొలీవియా వెళ్లే ముందు ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజల సంఘీభావ సంస్థను ఉద్దేశించి చేగువేరా ఒక సందేశాన్ని పంపించాడు. చిలీ అర్జెంటీనా, పరుగ్వే సరిహద్దులో గెరిల్లా స్థావరం ఏర్పరుచుకున్న చేగువేరా బొలీవియా సైనిక ప్రభుత్వంపై 11 మాసాలపాటు విప్లవ పోరాటం సాగించాడు. ఆయన టీంలోని యాభైమందిలో 17మంది క్యూబన్లు ఉ ండేవారు. చేగువేరా ఎక్కడినుంచి పోరాడుతున్నది ఎవ్వరికీ తెలియదు. చేగువేరా క్యూబా రాయబారిగా, రష్యా, చైనా తదితర అనేక దేశాలు పర్యటించిన ఆయన భారత్‌ను పర్యటించారు. ఆనాటి ప్రధాని నెహ్రూను కలుసుకున్నాడు. బానిసత్వంలో మగ్గిపోతున్న బొలీవియన్లకై పోరాటం చేయాలని చేగువేరా నిర్ణయించుకున్నాడు. చేగువేరా గెరిల్లాలతో ఒక లోయలో ప్రవేశించారు. దీనిని గమనించిన సైన్యం నలువైపులా లోయని చుట్టుముట్టి చేగువెరాను అతి దారుణంగా కాల్చి చంపారు. 1967 అక్టోబర్ 9న అమరుడైనాడు. 39ఏళ్ళకే ఆ విప్ల వజ్యోతి ఆరి పోయింది . తనను చంపినా విప్లవం ఆగి పోదని ధైర్యం గా చెప్పాడు .చేగువేరా ప్రాణాలు కోల్పోయినా అనంతరం ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. 1997 లో అక్టోబర్ 17 న చేగువేరాను క్యూబా శాంతా క్లారా లో మళ్ళీ గౌరవం గా సమాధి చేశారు.

# మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల సుపరిపాలన, పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..

## ఇంటింటి ప్రచారానికి సిద్ధం కావాలి..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి..

కరీంనగర్ జూన్ 13, (న్యూస్ పల్స్)గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, పథకాలు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని , ఇంటింటి ప్రచారానికి బిజెపి శ్రేణులంతా సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మహాజన్ సంపర్క్ అభియాన్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి ఈనెల 20 నుండి చేపట్టే ఇంటికి ప్రచార కార్యక్రమ ఏర్పాట్ల విషయాలను వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని బిజెపి శ్రేణులంతా ప్రతి ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి సుపరిపాలనను వివరించడం జరుగుతుందన్నారు. మోడీ బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల కోసం వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టిందని , కానీ రాష్ట్రంలోని కెసిఆర్ బిజెపి ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందన్నారు. అందుకే ప్రతి గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి , ఇంటింటికి తెలియజేయాలనే ఉద్దేశంతో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటింటి ప్రచారంలో బిజెపి బాధ్యులందరూ, వివిధ మోర్చా బాధ్యులందరూ చురుకైన పాత్ర పోషించాలని, కేంద్ర ప్రభుత్వ పనితీరును ,పథకాలను వివరించి స్థానిక ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. పథకాల రూపకల్పనకు సంబంధించిన సమగ్ర వివరాల కరపత్రం ప్రతి ఇంటికి చేరవేయాలని, ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శిరీష హత్య కేసును సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్

హైదరాబాద్ జూన్ 13 రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన శిరీష హత్య కేసుపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. ఈ కేసును కమిషన్ సుమోటో కేసుగా స్వీకరించింది. కథలాపూర్‌లో బాలిక హత్యపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. నిందితులను అరెస్ట్ చేయాలని, 3 రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని తెలంగాణ డీజీపీని జాతీయ మహిళా కమిషన్ ఆదేశించింది. పరిగి మండలం కాళ్ళాపూర్ గ్రామానికి చెందిన జట్టు శిరీష(19) శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులో చెరువు దగ్గర హత్యకు గురైన సంగతి తెలిసిందే. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అయితే సోమవారం బంధువులు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోగా పోలీసులు వెళ్లి నిలిపివేశారు. అనంతరం శిరీష మృతదేహాన్ని రీ పోస్టుమార్టం చేయాలని నిర్ణయించారు. మహిళా డాక్టర్‌ను గ్రామానికి తీసుకెళ్లి రీ పోస్టుమార్టం నిర్వహించారు. అయితే శరీర భాగాలను పరిశీలించి వైద్యులు వివరాలు సేకరించి ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. 24గంటల వ్యవధిలోనే రెండు సార్లు పోస్టుమార్టం ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శిరీష మృతదేహంపై గాయాలు, కళ్లను పొడిచినట్లు, శరీరం కింద భాగంగా స్క్రూడ్రైవర్ లాంటి వస్తువుతో గాయపరిచినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. అయితే శిరీషది హత్యగా పరిగణిస్తారా.. ఆత్మహత్యగా పరిగణిస్తారా..? అనేది పోలీసులు తెల్చాల్సి ఉంది.

# దంపతుల ఆత్మహత్య

మేడ్చల్ రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ జి కే కాలనీలో భార్య భర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. వ్యక్తిగత, కుటుంబ సమస్యలతో ఇద్దరూ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు అని కీసర పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం అర్ధ రాత్రి ఘటన జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ బడులు

తాండూర్ తాండూర్ మండల్ లోని కాసిపేట పాఠశాల సోమవారం ప్రారంభంఅయ్యింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపడం అభినందనీయమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హెడ్‌మాస్టర్, టీచర్లు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా భోధన చేస్తున్నామని తెలిపారు. మెరుగైన వసతులు కల్పించడంతో పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని అన్నారు.అనంతరం పాఠశాల చైర్మన్ దాడి సురేష్ మాట్లాడుతూ ఇన్నాళ్లు ఆట పాటలు, తాత, అమ్మమ్మ, నానమ్మలతో హాయిగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు. వేసవి సెలవుల తర్వాత పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు అడుగులు వేస్తున్నారు. సోమవారంతో అడుగిడుతున్న కొత్త విద్యా సంవత్సరంలో ఎప్పటిలాగే అన్ని పాఠశాలలు పున:ప్రారంభం.బోసిపోయిన బడి గోడలు కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు సోమవారం తెరుచుకొన్నాయి. దీంతో విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకిఅడుగుపెట్టనున్నారు అన్నారు.సెలవుల్లో ఆటపాటలు..బంధుమిత్రుల ఇళ్లలో కాలక్షేపం చేసిన బాలబాలికలు నేటి నుండి మళ్లీ బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గత వారం రోజులుగా గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తు ప్రైవేటు పాఠశాలల ఆర్భాటపు ప్రచారాలకు ధీటుగా ఇంటింటికి తిరుగుతు తల్లిదండ్రులను కలిసి పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాల్సిందిగా ప్రచారం సాగించారు అన్నారు.

# కుక్కల దాడిలో 40 గొర్రెలు మృతి

అన్నమయ్య కుక్కల దాడిలో నలభై గొర్రెలు మృతి చెందిన ఘటన బి.కొత్తకోట మండలం బడికాయల పల్లి గ్రామంలో జరిగింది. సోమవారంర్ధరాత్రి ప్రాంతంలో రైతు పసుపులేటి వెంకటరమణ కు చెందిన గొర్రెల పాకలో ఉంచిన సుమారు 40 గొర్రెల పై కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి తిన్నాయి. ఉదయం 6 గంటల సమయంలో గమనించిన రైతు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడు. అయినా అధికారులు పట్టించుకోలేదని అన్నాడు.మాకు ఇంకేం పని లేదా అంటూ ఉన్నతాధికారులు చెప్తే తప్ప మేము ఎక్కడికి రాము అంటూ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దురుసుగా మాట్లాడినట్లు అరోపించాడు. సమయానికి పశు వైద్య అధికారులు స్పందించి ఉంటే మా గొర్రెలు కొన్నయినా బతికేయంటూ రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. చనిపోయిన గొర్రెల సుమారు రెండున్నర లక్షల వరకు ఉందని తెలిపిన రైతు ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# రేవంత్ రెడ్డి సక్సెస్.. బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.

హైదరాబాద్ జూన్ 13, (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయాలు శరవేగంగా మారిపోతు న్నాయ్. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నేతల జంపింగ్‌లు ఎక్కువయ్యాయి. ఏ పార్టీలో అయితే తమకు ప్రాధాన్యత ఉంటుందో.. ఎక్కడైతే టికెట్ దక్కే ఛాన్స్ ఉంటుందో అని లెక్కలేసుకుని కండువాలు మార్చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పార్టీలోకి వెళ్తున్నారంటే ఓ లెక్కంటుంది.. కానీ అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వెళ్తుండటంతో బీఆర్ఎస్‌లో అసలేం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొందని అధిష్టానం తలలు పట్టుకుంటోందట. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు బీఆర్ఎస్‌కు బైబై చెప్పేసి కాంగ్రెస్ బీజేపీలో చేరిపోగా.. ఆ జాబితాలోకి మరికొందరు నేతలు చేరిపోతున్నట్లుగా తాజాగా అందుతున్న సమాచారాన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆయన.. కీలక నేత, ఉద్యమకారుడు కావడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన ఆ కీలక నేత మరెవరో కాదు తెలంగాణ ఉద్యమకారుడు కూచాడి శ్రీహరిరావు. ఈయన సీఎం కేసీఆర్ అత్యంత సన్నిహితుడిగా.. మంత్రి కేటీఆర్‌తోనూ దగ్గరి సంబంధాలు కలిగిన నేత. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి రాజకీయ శిష్యుడిగా శ్రీహరికి పేరుంది. ఉద్యమకాలంలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పశ్చిమ ప్రాంతానికి సారథ్యం వహించిన ఈయన.. 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీచేసి గట్టిపోటీ ఇచ్చారు. అయితే.. 2018 ఎన్నికల

## కేసీఆర్ అత్యంత సన్నిహితుడు కూచాడి శ్రీహరిరావు రాజీనామా..

టైమ్‌లో అధిష్టానం, కేటీఆర్ సూచనతో పోటీచేయకుండా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి మద్దతుగా నిలిచి గెలిపించారు. ఇన్నిరోజులుగా అంతా బాగానే ఉన్నా ఈ మధ్యే ఇంద్రకరణ్ రెడ్డితో శ్రీహరిరావుకు అస్సలు పడట్లేదు. కొన్ని అంతర్గత కారణాల దృష్ట్యా అటు మంత్రితో.. ఇటు పార్టీకి దూరమవుతూ వచ్చారు. ఇన్నాళ్లు పార్టీలో అసంతృప్తిగానే పార్టీలో ఉన్న శ్రీహరి.. ఎన్నికలు సమీపిస్తుండటంతో అనుచరులు, కార్యకర్తల ఒత్తిడి మేరకు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.నిర్మల్ జిల్లా కేంద్రంలో అనుచరులు, ముఖ్య నేతలతో కూచాడి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్‌లో పరిస్థితి ఇలా ఉంది..? అధిష్టానం పట్టించుకోవట్లేదు.. ఏ పార్టీలోకి వెళితే మంచిది..? అని అనుచరులతో శ్రీహరి చర్చించారు. కాంగ్రెస్‌లో చేరితే బాగుంటుందని అనుచరులు ఆయనకు చెప్పినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. సమావేశం అనంతరం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఉద్యమంలో ముందుండి పోరాడినప్పటికీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సరైన గుర్తింపు రాలేదని శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు గెలిచిన బీఆర్ఎస్ ప్రజలను వంచించిందని.. ఇలాంటి మోసాలు చూడటం ఇష్టం లేక రాజీనామా చేస్తున్నాని ప్రకటించారు. ఆఖరిలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని శ్రీహరి ఆకాంక్షించారు. అంటే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పకనే చెప్పేశారన్న మాట.రేవంత్ ఆహ్వానంతోనే..?కాంగ్రెస్‌లో చేరాలని శ్రీహరికి.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గత నెలలోనే ఆహ్వానం పంపారు. ఇందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినప్పటికీ ముహూర్తం ఖరారు చేసుకోలేదు. వాస్తవానికి కర్ణాటక ఎన్నికల తర్వాత అధికారపార్టీలో ఎవరైతే అసంతృప్తులు ఉంటారో వారందర్నీ సంప్రదించి.. ఆహ్వానించే పనిలో రేవంత్ రెడ్డి బిజిబిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే శ్రీహరికి ఆహ్వానం పంపడం..ఆయనరాజీనామాచేయడం జరిగింది. అంటే.. రేవంత్ రెడ్డి మంత్రాంగం ఫలించిందన్న మాట. శ్రీహరి కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరతారో.. చేరాక ఈయనకు పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత ఉంటుందో తెలియాలి మరి.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం..


## ల్యాండింగ్ సమయంలో రన్ వేను తాకిన తోక భాగం

విమానానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్ పోర్టు లో విమానం ల్యాండ్ అవుతుండగా దాని తోక భాగం నేలకు తాకింది. వెంటనే అప్రమత్తమైన పైలెట్లు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు.వివరాల్లోకి వెళితే.. కోల్ కతా ? ఢిల్లీ ఇండిగో వీటీ-ఐఎంజీ విమానం జూన్ 11వ తేదీన కోల్ కతా నుంచి వచ్చింది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా.. ప్రమాదవశాత్తు దాని తోక భాగం రన్ వేపై నేలను తాకింది. దీంతో వెంటనే అప్రమత్తమైన పైలెట్లు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో విమానం దెబ్బతినడంతో దాని సర్వీసులను అధికారులు నిలిపివేశారు.ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలో ల్యాండ్ అయ్యేంత వరకు విమానంలో ఎలాంటి సమస్యా తలెత్తలేదని తెలిపింది. రన్ వేపైకి చేరుకునే సమయంలో సాధారణం కంటే భిన్నంగా విమానం కదులుతున్నట్లు పైలెట్లు గుర్తించినట్లు పేర్కొంది. ఈ క్రమంలో ల్యాండింగ్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపింది. కిందకు దిగే సమయంలో విమానం తోక ఒక్కసారిగా రన్ వేను తాకినట్లు వెల్లడించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు డీజీసీఏ తన ప్రకటనలో తెలిపింది.




# ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాలను వణికించిన భూకంపం

ఢిల్లీ జూన్ 13, (న్యూస్ పల్స్) ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో మంగళవారం భూకంపం సంభవించింది. దేశ రాజధాని సహా పరిసర ప్రాంతాలైన పంజాబ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లా గందో భలేసా గ్రామానికి 18 కిలోమీటర్ల దూరంలో 30 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో ఢిల్లీ, పంజాబ్ సహా ఉత్తరాది ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. రాజధానిలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల లో నుంచి ఒక్కసారిగా బైటకి పరుగులు తీశారు. పాకిస్థాన్ లాహోర్ లోనూ భూమి కంపించింది.




# కూరలో ఉప్పు తక్కువైందని రుచికి అదనపు ఉప్పు ఉపయోగిస్తున్నారా?జాగ్రత్త మీ ఆయుష్షు మరో? ౨ సంవత్సరాలు తగ్గిపోతుంది



ఆహారాన్ని తయారు చేసిన తర్వాత ఉప్పు కలపడం మీకు అలవాటు ఉందా? కాబట్టి ఈరోజే నిష్క్రమించండి. అవును, ఉప్పు మన శరీరానికి ఎంత మేలు చేస్తుందో అంతే చెడ్డది. ఆహార పదార్థాల తయారీలో ఉప్పు వాడితే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ తయారుచేసిన ఆహారంలో ఉప్పు కలిపితే అది మన జీవితానికి ముల్లులాంటిదే.బ్రిటన్‌లో 500,000 కంటే ఎక్కువ మంది మధ్య వయస్కులపై చేసిన అధ్యయనంలో అదనపు ఉప్పుతో తయారు చేసిన ఆహారాన్ని తినే వ్యక్తులు అకాల మరణానికి గురయ్యే ప్రమాదం ఉందని కనుగొన్నారు.తయారుచేసిన ఆహారంలో ఉప్పు వేయని వారిపై, ఆహారంలో ఉప్పు వేసుకునే వారిపై ఈ పరిశోధన జరిగింది. 28 మంది అకాల మరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. వీరంతా ఈ విధంగా ఉప్పు తీసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధ్యయనంలో వెల్లడైంది.పరిశోధన ఏం చెబుతోంది?సాధారణంగా చెప్పాలంటే, 40 నుంచి 69 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి వంద మందిలో ముగ్గురు ఉప్పును ఎక్కువగా తీసుకోవడం వల్ల అకాల మరణానికి గురవుతున్నారని అధ్యయనం తెలిపింది. తయారుచేసిన ఆహారంలో ఉప్పు కలిపితే అకాల మరణానికి దారితీస్తుందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ఆహారంలో అదనపు ఉప్పును జోడించడం వల్ల 50 ఏళ్ల వయస్సు ఉన్న పురుషుల ఆయుర్దాయం రెండేళ్లు మరియు అదే వయస్సు గల మహిళలకు 1.5 ఏళ్లు తగ్గుతుందని పరిశోధన వెల్లడించింది.గుండె జబ్బులకు కారణమేమిటో తెలుసా?గుండె జబ్బులకు కారణమేమిటో తెలుసా?పరిశోధకుడు లు క్వి ఏమి చెప్పారు?టులేన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ ప్రొఫెసర్ లు క్వి నేతృత్వంలోని ఈ అధ్యయనం ప్రకారం, తయారుచేసిన భోజనంలో ఉప్పు కలపడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇది అకాల మరణానికి దారితీస్తుంది. మా పరిశోధనలో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆహారం తయారుచేసేటప్పుడు రుచికి అనుగుణంగా ఉప్పు వాడటం మంచిది. దీని మితిమీరిన వినియోగం మానవ జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుందని లు క్వి చెప్పారు. ఇలా మనం భోజనంలో ఉప్పు తగ్గించుకుంటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.డాష్ డైట్: అధిక రక్తపోటు (బీపీ సమస్య) ఉన్నవారికి ఈ ఆహారం ఉత్తమం.డాష్ డైట్: అధిక రక్తపోటు (బీపీ సమస్య) ఉన్నవారికి ఈ ఆహారం ఉత్తమం. పండ్లు మరియు కూరగాయలు తినడం అకాల మరణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది!పండ్లు మరియు కూరగాయలు తినడం అకాల మరణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది!ఈ అధ్యయనం 500,000 కంటే ఎక్కువ మధ్య వయస్కులపై నిర్వహించబడింది మరియు ఈ అధ్యయనం నుండి అనేక అంశాలు ఉద్భవించాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలకు ఉప్పు కలపడం వల్ల అకాల మరణాల ప్రమాదం పెరుగుతుందని ఒక అధ్యయనం తెలిపింది. అయితే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినేవారిలో అకాల మరణాల ముప్పు కొంచెం తక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది.అందుకే ఉప్పును ఇలా వినియోగిస్తున్నారంటే దాన్ని బ్యాలెన్స్ చేసుకునేందుకు కూరగాయలు, పండ్లను తినడం మంచిదని అధ్యయనంలో తేలింది. పండ్లు మరియు కూరగాయలలో అధికంగా ఉండే పొటాషియం అకాల మరణాలను తగ్గిస్తుంది.మీరు తినే ఈ ఆహారాలు జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తాయని మీకు తెలుసా?మీరు తినే ఈ ఆహారాలు జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తాయని మీకు తెలుసా?తయారుచేసిన ఆహారాలకు ఉప్పు కలపడం మానేయండి!మీరు సిద్ధం చేసిన ఆహారాలలో ఉప్పు తినకుండా ఉండాలని అధ్యయనం సూచించింది. వంట చేయడానికి ముందు ఉప్పు వేసి ఆహారం తయారు చేయవచ్చు. దీని ద్వారా శరీరానికి సోడియం కూడా అందుతుంది. కానీ చాలా మందికి భోజనానికి వచ్చిన తర్వాత ఉప్పు వేసుకునే అలవాటు ఉంటుంది. ఇది నిజంగా మంచిది కాదు. ఈ రకమైన అభిరుచి వారికి అకాల మరణాన్ని కూడా తెచ్చిపెడుతుంది. కాబట్టి ఈ అలవాటు మానుకోండి.ఉప్పు తక్కువగా తింటే ఇబ్బంది!మీరు చాలా తక్కువ ఉప్పు తింటే, మీ శరీరానికి తగినంత సోడియం లభించదు. దీని కారణంగా మీరు టైప్ 2 డయాబెటిస్‌కు గురవుతారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు చాలా తక్కువ ఉప్పు తింటే, అది శరీరంలో ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది. ఇన్సులిన్ అనే హార్మోన్ నుండి వచ్చే సంకేతాలకు కణాలు సరిగా స్పందించవు. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. కాబట్టి మనం ఆహారం తయారుచేసేటప్పుడు ఎంత ఉప్పు అవసరమో అంతే వాడుకోవచ్చు. దీని ద్వారా సోడియం స్థాయిని సమతుల్యంగా ఉంచుకోవచ్చు.మన శరీరానికి ఎంత ఉప్పు సరిపోతుంది?అకాడెమీ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ ప్రతిరోజూ 1,500 ఎణ నుండి 2,300 ఎణ ఉప్పు (1 టీస్పూన్ కంటే కొంచెం తక్కువ) తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది. ఇది అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్ మరియు కరోనరీ హార్ట్ డిసీజ్‌లను నివారిస్తుంది. ఇది ఇకపై మైనర్లకు వర్తించదు. ఎందుకంటే 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వారి శక్తికి అనుగుణంగా ఉప్పు తీసుకోవచ్చు.అయితే వీలైనంత వరకు ఉడకని ఆహారాన్ని ఉప్పుతో తినకుండా ఉండటం మంచిది. డైనింగ్ టేబుల్ మీద సాల్ట్ షేకర్ పెట్టకపోవడమే మంచిది.

# పిల్లల్లో హైబీపీ.. ఇలా కట్టడి చేయవచ్చు



రక్తం శరీరంలోని అన్ని భాగాలకు వెళ్లినప్పుడు ధమనుల గోడలపై ప్రయోగించే రక్తం యొక్క బలాన్ని రక్తపోటు అంటారు. గుండె పంపింగ్ చర్య రక్తపోటును సృష్టిస్తుంది.రక్తం సక్రమంగా ప్రవహించాలంటే కొంత మొత్తంలో రక్తపోటు అవసరం. రక్తపోటు రోజంతా మారుతూ ఉంటుంది. ఇది ఉదయం అత్యల్పంగా ప్రారంభమవుతుంది. మరియు రోజు గడిచేకొద్దీ, ఇది క్రమంగా పెరుగుతుంది. ఆందోళన, ఉత్సాహం మరియు కఠినమైన వ్యాయామం మీ సాధారణ రక్తపోటును పెంచుతాయి.బ్లడ్ ప్రెజర్ రీడింగ్‌లను అర్థం చేసుకోవడం:రక్తపోటు పఠనానికి రెండు సంఖ్యలు ఉంటాయి. అవి రెండూ ఎంతో ముఖ్యమైనవి.అగ్ర సంఖ్య సిస్టోలిక్ రక్తపోటును సూచిస్తుంది. గుండె సంకోచిస్తున్నప్పుడు రక్తం ధమని గోడకు ఎంత గట్టిగా తగిలిందో ఇది కొలుస్తుంది.దిగువ సంఖ్య డయాస్టొలిక్ రక్తపోటును సూచిస్తుంది. గుండె చప్పుడుల మధ్య సడలుతున్నప్పుడు రక్తం ధమని గోడకు ఎంత గట్టిగా తగులుతుందో ఇది కొలుస్తుంది.అమెజాన్ సేల్: బెడ్, టీవీ, కుర్చీ మొదలైన ఫర్నిచర్స్ అన్నీ 70% భారీ తగ్గింపు..అమెజాన్ సేల్: బెడ్, టీవీ, కుర్చీ మొదలైన ఫర్నిచర్స్ అన్నీ 70% భారీ తగ్గింపు..బ్లడ్ ప్రెజర్ రీడింగ్ తీసుకోవడం:రక్తపోటును తనిఖీ చేయడానికి, చేయి చుట్టూ కఫ్ ఉంచబడుతుంది. కఫ్ చేతికి సరిగ్గా సరిపోయేలా చేయడం ముఖ్యం. ఒక స్టెతస్కోప్ కఫ్ క్రింద, ధమని మీద చర్మంపై ఉంచబడుతుంది.కఫ్ గాలితో పైకి పంపబడుతుంది. తద్వారా అది చేతిపై బిగుతుగా ఉంటుంది. అప్పుడు గాలి నెమ్మదిగా బయటకు వదలబడుతుంది. ధమనుల ద్వారా రక్తం వెనక్కి నెట్టడం వల్ల స్టెతస్కోప్ ద్వారా శబ్దాలు వినబడతాయి. వినబడే మొదటి శబ్దం సిస్టోలిక్ రక్తపోటు. ధ్వని అదృశ్యమైనప్పుడు, ఇది డయాస్టొలిక్ రక్తపోటు.స్టెతస్కోప్‌తో ఎవరూ వినాల్సిన అవసరం లేకుండా కొన్ని రక్తపోటు యంత్రాలు ఈ కొలతలను స్వయంచాలకంగా గుర్తించగలవు.రక్తపోటును నియంత్రించడానికి వెల్లుల్లిని ఈ విధంగా ఉపయోగించండిరక్తపోటును నియంత్రించడానికి వెల్లుల్లిని ఈ విధంగా ఉపయోగించండిపిల్లల సాధారణ రక్తపోటు:పిల్లల కోసం సాధారణ రక్తపోటు కొలత మూడు కారకాలపై ఆధారపడి ఉంటుంది. వయస్సు, లింగం మరియు ఎత్తు. 13 సంవత్సరాల వయస్సులో, సాధారణ వయోజన రక్తపోటు కొలతలు ఉపయోగించబడతాయి.అధిక రక్తపోటు ఉన్నవారు వారి రక్త నాళాల గోడలపై రక్త ప్రసరణ యొక్క అధిక శక్తిని కలిగి ఉంటారు. "హైపర్‌టెన్షన్" అంటే అధిక రక్తపోటు లేదా వయస్సు, లింగం మరియు ఎత్తు కోసం 95 శాతం కంటే ఎక్కువ రక్తపోటు.120/80 కంటే ఎక్కువ రక్తపోటు ఉన్న పిల్లలందరికీ హైపర్‌టెన్షన్ (ఎలివేటెడ్ బ్లడ్ ప్రెజర్ అని కూడా పిలుస్తారు) వచ్చే ప్రమాదం ఉన్నందున పర్యవేక్షణ అవసరం. రక్తపోటును నిర్ధారించడానికి సాధారణంగా ఒకటి కంటే ఎక్కువ కొలతలు తీసుకుంటారు. అయినప్పటికీ, రక్తపోటు తీవ్రంగా ఉంటే, రోగ నిర్ధారణ చేయవచ్చు. అధిక రక్తపోటు యొక్క నమూనా రక్తపోటు నిర్ధారణను స్థాపించడంలో సహాయపడుతుంది. అయితే అవయవ దెబ్బతినే ప్రమాదం ఉన్నందున హైపర్‌టెన్షన్ ఔషధాన్ని ప్రారంభించే ముందు పిల్లలందరికీ ఎకోకార్డియోగ్రామ్ (గుండె పరీక్ష) సిఫార్సు చేసింది.అధిక రక్తపోటుకు కారణాలుభారతీయులలో మూడింట ఒక వంతు మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని అధ్యయనం చెబుతోంది; అందులో ఎక్కువ మంది మహిళలేభారతీయులలో మూడింట ఒక వంతు మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని అధ్యయనం చెబుతోంది; అందులో ఎక్కువ మంది మహిళలేప్రాథమిక రక్తపోటు:ప్రాథమిక రక్తపోటు:అధిక రక్తపోటుకు అత్యంత సాధారణ కారణం ప్రైమరీ హైపర్‌టెన్షన్ అని పిలువబడే వారసత్వ (జన్యు) రూపం. ఇది పెద్దలు మరియు పిల్లలలో అధిక రక్తపోటు ఉన్న కేసులలో ఎక్కువ భాగం. ప్రాథమిక రక్తపోటుకు కారణం తెలియదు. ప్రాథమిక రక్తపోటు ఉన్న పిల్లలు మరియు యుక్త వయస్సులో తరచుగా అధిక బరువు ఉంటుంది.ద్వితీయ రక్తపోటు:మూత్రపిండ సమస్యలు, మూత్రపిండాలకు ధమనులు కుంచించుకుపోవడం, బృహద్ధమని యొక్క సంకోచం వంటి గుండె యొక్క పుట్టుకతో వచ్చే లోపం లేదా అడ్రినల్ గ్రంథి యొక్క అరుదైన కణితులు వంటి అంతర్లీన కారణాల వల్ల అధిక రక్తపోటుతో మిగిలిన కేసులు ఉన్నాయి. అధిక రక్తపోటుకు కారణమయ్యే మరొక సమస్య ఉంటే, దానిని సెకండరీ హైపర్‌టెన్షన్ అంటారు.అధిక రక్త పీడనం యొక్క ప్రభావాలు:అధిక రక్తపోటు గుండె యొక్క పని భారాన్ని పెంచుతుంది. ఎందుకంటే ఇది అధిక పీడనానికి వ్యతిరేకంగా రక్త నాళాల ద్వారా రక్తాన్ని పిండి వేయాలి. గుండె గట్టిగా పంప్ చేయవలసి వచ్చినప్పుడు, గుండె యొక్క పంపింగ్ ఛాంబర్ (ఎడమ జఠరిక) పెద్దదిగా మరియు మందంగా మారవచ్చు.అధిక రక్తపోటు గుర్తించబడకుండా లేదా చికిత్స చేయకుండా కొనసాగితే, గుండె యొక్క ఎడమ వైపు క్రమంగా పెద్దదిగా లేదా మందంగా మారుతుంది (ఎడమ జఠరిక హైపర్ట్రోఫీ). కొరోనరీ ఆర్టరీ వ్యాధి మరియు బహుశా గుండెపోటును అభివృద్ధి చేయడానికి ఇది ప్రమాద కారకాల్లో ఒకటి.అధిక రక్తపోటుకు చికిత్స చేయకపోతే, అది మూత్ర పిండాలలోని ధమనులను కూడా దెబ్బతీస్తుంది. దీని వల్ల మూత్రపిండాలకు రక్త సరఫరా తగ్గిపోతుంది. మూత్ర పిండాలు సాధారణంగా పనిచేయలేవు. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారితీయవచ్చు.కాలక్రమేణా అనియంత్రిత అధిక రక్తపోటు మెదడుకు రక్తాన్ని తీసుకువచ్చే ధమనులకు కూడా హాని కలిగిస్తుంది. దీర్ఘకాలిక అధిక రక్తపోటు నాళాల గోడలు బలహీనపడటానికి కారణమవుతుంది. మెదడులో రక్తస్రావం (స్ట్రోక్) కారణమవుతుంది. ధమని తెరవడం ఇరుకైనది లేదా పూర్తిగా నిరోధించబడవచ్చు. ఈ సందర్భంలో, రక్తం మెదడుకు చేరుకోదు. ఇది మరొక రకమైన స్ట్రోక్.అధిక రక్తపోటు కంటికి హాని:అనియంత్రిత అధిక రక్తపోటు ధమనులను ఇరుకైన మరియు మెలితిప్పేలా చేయడం ద్వారా కంటికి హాని కలిగించవచ్చు, తద్వారా రక్త సరఫరా నిలిపి వేయబడుతుంది. చివరికి ఇది దృష్టి సమస్యలకు దారి తీస్తుంది.పిల్లలు మరియు కౌమారదశలో ఉన్న వారిలో గుండె పోటు, మూత్రపిండాల వైఫల్యం మరియు రక్త పోటు నుండి స్ట్రోక్‌లు అసాధారణమైనవి అని గుర్తుంచుకోవడం ముఖ్యం. అయినప్పటికీ, ఈ సమస్యలకు దారితీసే ప్రక్రియలు బహుశా బాల్యంలో ప్రారంభమవుతాయి. అందుకే పిల్లలు మరియు యుక్తవయస్కులు వారి రక్తపోటును సాధారణ ఆరోగ్య సంరక్షణ సందర్శనలతో కొలవాలి.అధిక రక్తపోటు సంకేతాలు, లక్షణాలు:హైపర్‌టెన్షన్‌ను సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ఎందుకంటే దీనికి సాధారణంగా సంకేతాలు మరియు లక్షణాలు లేవు. అధిక రక్తపోటు ఉన్న చాలా మంది రోగులు బాగానే కనిపిస్తారు. వారి రక్తపోటు పెరిగినట్లు తెలియదు.

# చర్మం అద్దంలా మెరిసిపోవాలా.. ఇలా చేయండి



ముఖం మెరిసిపోయేలా కనిపించాలని ప్రతి మహిళా కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం ముఖానికి చాలా క్రీములు, పౌడర్లు పూస్తుంటారు. ఫేషియల్స్, స్క్రబింగ్, పిగ్మెంటేషన్ ఇలా చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ అవి అన్ని సార్లు మెరుగైన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. అయితే ఈ చిట్కాలు పాటించి చూడండి. మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.పూర్తిస్థాయి ఆరోగ్యంతో ఉండాలిచర్మం పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉన్నప్పుడు గాజు చర్మంలా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. చర్మం రంధ్రాలు లేకుండా, కాంతివంతంగా మరియు అపారదర్శకంగా కనిపించాలంటే, చాలా విషయాలు జరగాలి. గ్లాస్ స్కిన్ కావాలంటే చర్మం నిజంగా అన్ని అంశాలలో ఆరోగ్యకరమైనదిగా ఉండాలి. శిశువుల్లో చాలా మృదువైన చర్మం ఉంటుంది. వారి చర్మం పూర్తి స్థాయి ఆరోగ్యంగా ఉండటమే దానికి కారణం.గ్లాస్ స్కిన్ మరియు కాంతివంతమైన, అపారదర్శక చర్మపు మెరుపును నిలుపుకోవాలనే తపన చాలా కాలం నుండే ప్రజల్లో ఉంది. అయితే గ్లాస్ స్కిన్ యొక్క ప్రకాశవంతంగా కనిపించడం నిజంగా లోపలి నుంచే వస్తుందని వైద్య నిపుణులు వివరిస్తున్నారు.ఆరోగ్యకరమైన జీవన శైలిగ్లాస్ స్కిన్ పొందాలంటే ఆరోగ్యకరమైన మరియు సమతుల్య జీవనశైలి అవసరం. అలాగే చర్మ సంరక్షణ నియమావళికి అంకితభావం కావాలి. మీరు నమ్మశక్యం కాని జన్యువులతో ఆశీర్వదించబడినప్పటికీ.. ఇవి ఖచ్చితంగా మీరు రాత్రిపూట పొందగలిగే చర్మ ఫలితాలు కాదు.గ్లాస్ స్కిన్ కావాలంటే ఏమేం కావాలి?× ఆయిల్ క్లెన్సర్, డబుల్ క్లీన్సింగ్ కోసం సున్నితమైన ఫోమ్ క్లెన్సర్ ఎక్స్ఫోలియేటర్ టోనర్ఎసెన్స్‌సీరం లేదా ఫేస్ ఆయిల్ మాయిశ్చరైజర్‌సన్ స్క్రీన్ ఫేస్ మాస్క్‌గ్లాస్ స్కిన్ కోసం ఇలా చేయండిముందుగా మీ ముఖాన్ని సున్నితమైన ఆయిల్ క్లెన్సర్‌తో కడుక్కోవాలి. అది రంధ్రాలను మూసుకుపోకుండా లేదా చర్మంలోని సహజ నూనెలను తొలగించదు. అప్పుడు, నురుగు వచ్చే సున్నితమైన క్లీన్సర్ తో శుభ్రం చేయాలి. మొదటి దశ కోసం బటర్ క్లెన్సర్‌ని ప్రయత్నించండి. రెండో దశ కోసం ఫేషియల్ క్లెన్సర్‌ని ప్రయత్నించండి.ఎక్స్‌ఫోలియేట్ చేయండిఎక్స్‌ఫోలియేషన్ అదనపు మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది. చర్మంపై ఉన్న బ్లాక్‌హెడ్స్‌ను తొలగిస్తుంది. సున్నితమైన చర్మం ఉంటే.. ఎక్స్‌ఫోలియేటింగ్‌ను వారానికి రెండుసార్లు మించకుండా వాడాలి.టోనర్ ఉపయోగించండిటోనర్లు చర్మం యొక్క జూఊని రీసెట్ చేయడంలో సహాయపడతాయి. అలాగే తర్వాత ఉపయోగించే ఉత్పత్తులు చర్మానికి చక్కగా సరిపోయేలా చేస్తాయి.ఎసెన్స్ ప్రయత్నించండిఎసెన్స్‌ను చేర్చడం వల్ల చర్మంలో తేమను అలాగే ఉంచుతుంది. అందువల్ల ఉత్పత్తుల శోషణలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడమే కాకుండా, సహజమైన మెరుపును అందిస్తుంది. కానీ క్రియాత్మక సారాంశం ఏదైనా చర్మ సంరక్షణ దినచర్య యొక్క ప్రయోజనాలను పెంచుతుంది.సీరం లేదా ఫేస్ ఆయిల్ఏదైనా గ్లాస్ స్కిన్ రొటీన్‌లో మరొక ప్రధానమైనది సీరం లేదా హైడ్రేటింగ్ ఫేషియల్ ఆయిల్‌ను కలిగి ఉంటుంది. ఇది తేలికైనది. కానీ యాంటీ ఆక్సిడెంట్లతో లోడ్ చేయబడుతుంది. ఇది చివరికి వృద్ధాప్య సంకేతాలకు దారితీసే ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. గ్లాస్ చర్మం కోసం, విటమిన్లు లేదా హైలురోనిక్ యాసిడ్ తో సీరమ్లను ఎంచుకోండి. ఎందుకంటే హైలురోనిక్ యాసిడ్ మీ చర్మాన్ని తేమగా మారుస్తుంది. సహజమైన మెరుపును తెస్తుంది.మాయిశ్చరైజర్‌ను వాడండిమాయిశ్చరైజర్ చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ముఖం జిడ్డుగా కాకుండా తేమగా ఉండేలా చేస్తుంది. అలాగే దాని తర్వాత సన్ స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా వాడాలి. ఇది సూర్య రశ్మి నుండి మీ చర్మాన్ని రక్షిస్తుంది. సన్‌స్క్రీన్ అనేది ఏదైనా రొటీన్‌లో చర్చించలేని దశ.మన్నికైనా ఫేస్ మాస్క్‌లను ఉపయోగించండిచర్మం ఎండబెట్టడం లేదా చికాకు కలిగించకుండా రంధ్రాల రూపాన్ని శుభ్రపరిచే మరియు తగ్గించే మట్టి ముసుగుల కోసం చూడండి. షీట్ మాస్క్‌లు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు తక్షణ మెరుపును ఇవ్వడానికి పని చేస్తాయి. అయితే తేనె వంటి ప్రశాంతమైన పదార్థాలతో చేసే చికిత్సలు చర్మానికి తేమ మరియు ప్రశాంతమైన కాంతిని అందిస్తాయి.మొటిమలు, పొడి చర్మం లేదా జిడ్డు చర్మం ఉంటే ఏమి చేయాలి?మొటిమలు, పొడి చర్మం లేదా జిడ్డు చర్మం ఉంటే ఏమి చేయాలి?చర్మం రకంతో సంబంధం లేకుండా ఎవరైనా గాజు చర్మాన్ని సాధించగలరని అంటారు నిపుణులు. ఇది మీ కోసం పని చేసే ఉత్పత్తులను కనుగొనడంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మం భిన్నంగా ఉంటుంది. మీ చర్మం కోసం పని చేసే సరైన ఉత్పత్తులతో, రూపాన్ని సాధించవచ్చు. అలాగే, చర్మ సంబంధిత సమస్యలు సీజన్లలో మరియు హార్మోన్ల కారణంగా నెలలో కూడా మారుతాయి. అయితే ఈ చర్మ సమస్యలతో కూడా గాజు చర్మం సమయం, సంరక్షణ మరియు నాణ్యమైన ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా సాధించవచ్చు. మీకు మొటిమలు వచ్చే చర్మం ఉన్నట్లయితే, జ్యూన్ బ్యూటీ బ్లెమిష్–క్లియరింగ్ సీరం టి సాలిసిలిక్ యాసిడ్ ఉన్న సీరం లేదా ఎక్స్‌ఫోలియంట్ కోసం చూడండి.నేను సహజంగా గాజు చర్మాన్ని ఎలా పొందగలను?ఆరోగ్యకరమైన మరియు సమతుల్య స్వీయ సంరక్షణ సాధన ఇక్కడ కీలకం. మీరు పుష్కలంగా నీరు తాగుతున్నారని, కెఫిన్ మరియు ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం, మీ శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం మరియు మంచి మొత్తంలో నిద్రపోతున్నట్లు మీరు నిర్ధారించుకోవాలి.ఎక్కువ కొవ్వు తినండిమీ చర్మ అవరోధం ఆరోగ్యకరమైన కొవ్వులను ప్రేమిస్తుంది. ఎందుకంటే అవి హైడ్రేటెడ్, మాయిశ్చరైజ్డ్ మరియు మృదువుగా ఉండటానికి సహాయపడతాయి.

# విటమిన్-ఈ వల్ల ప్రయోజనాలు తెలుసుకుంటే వదిలిపెట్టరు




విటమిన్లు, ఖనిజాలు మరియు బొటానికల్స్ చర్మాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా మార్చే మాయిశ్చరైజింగ్ పవర్‌హౌస్‌లుగా భావిస్తారు. ఆ జాబితాలో విటమిన్ ఇ కూడా ఒకటి. కొంత మంది దీనిని సప్లిమెంట్‌గా కూడా తీసుకుంటారు. అయితే చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఇ నిజంగా ప్రయోజనకరమేనా..? చర్మ సంరక్షణలో విటమిన్ ఇ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందా..? చర్మం పొడిబారడం, ముడతలకు చికిత్సగా చక్కగా పని చేస్తుంది.విటమిన్ ఇ అంటే ఏమిటి? ఎలా సాయపడుతుంది?విటమిన్ ఇ అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మీ శరీరం అంతటా కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడుతుంది. ఇది స్కిన్ ఆయిల్ లో లభిస్తుంది. ఇది మీ చర్మంలో తేమను ఉంచడానికి సహజమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ముఖం వంటి జిడ్డు గల చర్మ ఉపరితలాలు, విటమిన్ ఇ ని ఎక్కువ మొత్తంలో కలిగి ఉంటాయి. మరియు జిడ్డు చర్మం ఉన్న వారిలో సెబమ్(స్కిన్ ఆయిల్) ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.విటమిన్ ఇ స్థాయిలతో పాటు సెబమ్ సహజంగా వయస్సుతో తగ్గుతుంది. విటమిన్ ఇ కూడా అతినీలలోహిత కాంతి (జఎ) మూలాల ద్వారా క్షీణిస్తుంది:విటమిన్ ఇ స్థాయిలతో పాటు సెబమ్ సహజంగా వయస్సుతో తగ్గుతుంది. విటమిన్ ఇ కూడా అతినీలలోహిత కాంతి (జఎ) మూలాల ద్వారా క్షీణిస్తుంది:× చర్మశుద్ధి పడకలు× కొన్ని ఫ్లోరోసెంట్, హాలోజన్ మరియు ప్రకాశించే లైట్ బల్బుల్లో విటమిన్ ఇ ఉంటుంది.విటమిన్ ఇ చర్మానికి ఎలా ఉపయోగపడుతుంది?విటమిన్ ఇ అనేది గొప్ప మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. కానీ ఇది ప్రత్యక్ష ఔషధ పాత్రను కలిగి ఉంటే చాలా అధ్యయనాలలో అస్పష్టంగా ఉంది. దాని ప్రభావాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. ఇది సాధారణ చర్మం వృద్ధాప్యం మరియు తేమ లేకపోవడంతో కొంచెం సహాయపడటం మినహా ఏదైనా నిర్దిష్ట చర్మ పరిస్థితికి చికిత్స చేయదు.మాయిశ్చరైజర్లలో, విటమిన్ ఇ:× చర్మం తేమ కోల్పోకుండా ఆపుతుంది× కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది× చర్మాన్ని మృదువుగా చేస్తుంది.అలాగే విటమిన్ ఇ యూవీ కిరణాలను గ్రహిస్తుంది. వాటి తీవ్రతను తగ్గిస్తుంది. సూర్య రశ్మి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గిస్తుంది.అలాగే విటమిన్ ఇ యూవీ కిరణాలను గ్రహిస్తుంది. వాటి తీవ్రతను తగ్గిస్తుంది. సూర్య రశ్మి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గిస్తుంది. వాపు× ఎర్రబడటం× గట్టిపడటంఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ.. విటమిన్ ఇ ను సన్ స్క్రీన్ ఆయిల్ కు ప్రత్యామ్నాయంగా చూడవద్దని వైద్యులు చెబుతున్నారు. రెండు రకాల జఎ కాంతి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అతినీలలోహిత ం (జఎం) మరియు అతినీలలోహిత విటమిన్ ఇ కొంత జఎః కాంతిని గ్రహించగలదు, కానీ అన్నింటినీ కాదు. అదనంగా, విటమిన్ ఇ జఎం కాంతికి వ్యతిరేకంగా రక్షించదు. ఇది సన్ బర్న్ మరియు చర్మ క్యాన్సర్ కు దారి తీస్తుంది. అనేక అధ్యయనాలు విటమిన్ ఇ చర్మ క్యాన్సర్‌లను నిరోధించదు. చికిత్స చేయడంలో సహాయపడదని నిరూపించాయి. కాబట్టి, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్‌ను అప్లై చేసే మీ దినచర్యను కొనసాగించడం చాలా ముఖ్యం.చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఇ ఎలా ఉపయోగించాలి

# స్టార్ క్రికెటర్ కోహ్లీ పార్ట్నర్, ఈ బిలియనీర్ గురించి తెలుసా? నెట్‌వర్త్ ఎంతంటే?




భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆటగాడిగానే కాదు దేశవ్యాప్తంగా అనేక వ్యాపారాలు, స్టార్టప్స్‌లో పెట్టుబడుల ద్వారా రాణిస్తున్నాడు.కోహ్లీ ముఖ్యమైన వ్యాపార భాగస్వాములలో ఒకరు. బిలియనీర్ గురించి తెలుసా మీకు. ప్రత్యర్థి ఐపీఎల్ టీం ఓనరుతో కోహ్లీ మధ్య వ్యాపార సంబంధాలు ఏంటో ఒకసారి చూద్దాం!ఆయన ఎవరోకాదు రూ. 7,090 కోట్ల ఐపీఎల్ టీం ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గొయెంకా దేశీయ దిగ్గజం కంపెనీ మల్టీ బిలియన్డాలర్ల విలువైన ఆర్పీ గోయెంకా గ్రూప్ చైర్మన్ కూడా. ఈ కంపెనీ పవర్, ఎనర్జీ, ఎఫ్ఎంసీజీ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, విద్య వంటి అనేక పరిశ్రమలలో విస్తరించి ఉంది.ఐపీఎల్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ప్రత్యర్థి జట్టు ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయంకాతో అనేక వ్యాపారాల్లో జతకట్టడంతో పాటు ఇతర భాగస్వామ్యాలు కూడా ఉన్నాయి. 2017నుంచి కోహ్లీ ఫౌండేషన్, ఆర్పీసంజీవ్ ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ అవార్డ్స్ కోసంవిరాట్,సంజీవ్ జత కట్టారు. అలాగే పలు వ్యాపార వెంచర్లలో కీలక భాగస్వాములుగా ఉన్నారు. అంతేకాదు కోహ్లీ, గోయంకా ద్వయం సెలబ్రిటీ గోల్ఫ్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం విశేషందీంతో దాదాపు రూ. 50వేల కోట్ల ఆస్తి, రూ. 35,451 కోట్ల స్థిరమైన ఆదాయంతో ఆలరారుతున్న సంజీవ్ గోయెంకా ఆర్పీఎస్‌జీ గ్రూప్ నేతృత్వంలోని ప్రముఖ స్నాకింగ్ బ్రాండ్ 'టూ యమ్'కి బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా విరాట్ కోహ్లీ ఉండటం గమనార్హం.దీంతో పాటు ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ జట్టు , ఏటీకే మోహన్ బగాన్ ఫుడ్ బాల్ క్లబ్ ఓనరు కూడా .2023 నాటికి, ఆర్పీఎస్‌జీ గ్రూప్ గ్రూప్ ఆదాయం 4.3 బిలియన్ల డాలర్లకు పైమాటే. అంటూ దాదాపు రూ. 35,451 కోట్లకు పైనే. ఫోర్బ్స్ ప్రకారం, సంజీవ్ గోయెంకా వ్యక్తిగత నికర విలువ రూ. 17,300 కోట్లు. ఫోర్బ్స్ 2022 నివేదిక ప్రకారం భారతదేశంలో 83వ అత్యంత సంపన్నుడు, మొత్తం ప్రపంచంలో 1238వ స్థానంలో ఉన్నారు.1961, జనవరి 29న పశ్చిమ బెంగాల్, కోల్‌కతాలో వ్యాపారవేత్త రామ ప్రసాద్ గోయెంకా, సుశీలా దేవి దంపతులకు జన్మించారు.

# విభిన్నంగా ఆడి వరల్డ్‌కప్ కొట్టబోతున్నాం: రోహిత్



ఇటీవలే ముగిసిన డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా రన్నరప్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్లో భారత్ 209 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యింది.2013లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన టీమిండియా అప్పటినుంచి మళ్లీ మరో కప్ కొట్టేలేకపోయింది. ధోని తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న కోహ్లీ 2019 వన్డే వరల్డ్‌కప్ , 2021 టి20 వరల్డ్‌కప్‌లో టీమిండియాను విజేతగా నిలపడంలో విఫలమయ్యాడు. అదే ఏడాది జరిగిన 2021 డబ్ల్యూటీసీ తొలి ఛాంపియన్‌షిప్‌లోనూ కోహ్లీ సారధ్యంలోని టీమిండియా రన్నరప్‌కే పరిమితమైంది.దీంతో కోహ్లీ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న రోహిత్ శర్మకు కూడా ఏది కలిసిరావడం లేదు. 2022 టి20 వరల్డ్‌కప్‌తో పాటు ఆసియా కప్ 2022.. తాజాగా డబ్ల్యూటీసీ 2023లోనూ టీమిండియాను విజేతగా నిలపడంలో విఫలమయ్యాడు. పైగా టెస్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ పనికిరాడని.. వెంటనే అతన్ని తొలగించాలంటూ అభిమానులు ట్విటర్‌లో డిమాండ్ చేయడం ఆసక్తి కలిగించింది.అయితే ఈ విమర్శలు పట్టించుకోని రోహిత్ అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌పై తన దృష్టిని సారించాడు. పుష్కరకాలం తర్వాత మళ్లీ వన్డే వరల్డ్‌కప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తుండడంతో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. స్వదేశంలో మెగాటోర్నీ జరుగుతుండడంతో ఈసారి కప్ టీమిండియాదేనని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వన్డే ప్రపంచకప్‌కు సంబంధించి అనుసరించబోతున్న గేమ్ స్ట్రాటజీని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వివరించాడు."అక్టోబర్‌లో భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాం. మెగాటోర్నీలో విభిన్నమైన ఆటతీరుతో రాణించేందుకు ప్రయత్నిస్తాం. తప్పకుండా అభిమానులను అలరించేందుకు తీవ్రంగా కృషి చేస్తాం. ఈ మ్యాచ్ గెలవాలి.. ఆ మ్యాచ్‌లో విజయం సాధించాలని మాత్రమే ఆలోచించం. ప్రతి మ్యాచ్ మాకు చాలా ముఖ్యమని భావిస్తాం. అందుకోసం మా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శిస్తామనడంలో సందేహం లేదు. ఈసారి వన్డే వరల్డ్‌కప్‌ను విభిన్నంగా ఆడి కప్‌ను సొంతం చేసుకోవడంపై దృష్టి పెట్టనున్నాం." అని పేర్కొన్నాడు.కాగా రోహిత్ శర్మకు 2023 వన్డే వరల్డ్‌కప్ అటు కెప్టెన్‌గా.. ఆటగాడిగా చివరిదయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే అతని వయసు 36 ఏళ్లు. ఫిట్‌నెస్ దృష్ట్యా చూసుకుంటే రోహిత్ వన్డే వరల్డ్‌కప్ ముగిసిన తర్వాత రిటైర్ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# ఇంగ్లండ్‌లోనే ఎందుకు జరగాలి? వేరే పిచ్ పెట్టాల్సిందే.. పెరుగుతున్న మద్దతు





వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ 2021-23 విజేతగా పాట్ కమ్మిన్స్ సారధ్యంలోని ఆస్ట్రేలియా నిలిచిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్లో 209 పరుగుల తేడాతో టీమిండియాను చిత్తు చేసిన ఆస్ట్రేలియా విశ్వవిజేతగా నిలిచింది.మరోవైపు ఐసీసీ టైటిల్ సాధించి పదేళ్ల నిరీక్షణకు తెరదించాలని ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన రోహిత్ సేనకు మాత్రం తీవ్ర నిరాశే మిగిలింది.అంతకుముందు 2021లో ఇదే ఇంగ్లండ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో కూడా భారత జట్టు ఓటమి చవిచూసింది. కాగా డబ్ల్యూటీసీ-2025 కూడా ఇంగ్లండ్‌లోనే జరగనుండడం గమనార్హం. అయితే ఈ చాంపియన్‌షిప్ ఫైనల్‌ను కేవలం ఇంగ్లండ్‌లోనే నిర్వహించడం సరికాదని పలువరు మాజీలు మొదటి నుంచే అభిప్రాయపడుతున్న సంగతి తెలిసిందే. ఇదే విషయంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కాస్త ఆసహనం వ్యక్తం చేశాడు.ఫైనల్ మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్ మాట్లాడుతూ.. "ఫైనల్‌కు ఇంగ్లండ్‌లోనే నిర్వహించాలనే రూల్ కూడా ఏం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ మ్యాచ్ నిర్వహించవచ్చు. అది కూడా జూన్‌లోనే షెడ్యూల్ చేయాలని లేదు కాదా. సీసీ ట్రోఫీ గెలవడం కంటే గొప్ప విషయం మరొకటి ఉండదు.ఈ ఓటమితో జట్టులో ఉన్న ప్రతీ ఒక్కరు తీవ్ర నిరాశకు గురయ్యారు" అని అన్నాడు. తాజాగా రోహిత్ వాఖ్యలతో వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా కూడా ఏకీభవించాడు. తదుపరి డబ్ల్యూటీసీ ఫైనల్‌ను తన స్వదేశం బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో నిర్వహించాలని లారా అభిప్రాయపడ్డాడు."డబ్ల్యూటీసీ-2025ను బార్బడోస్‌లో నిర్వహించాలని నేను భావిస్తున్నాను. అది కూడా జూన్‌లో కాకుండా మార్చిలో జరగాలి. ఫైనల్‌కు చేరే రెండు జట్ల ఐస్‌లాండ్స్ అందాలను ఆస్వాదించాలని" ఓ యూజర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ పోస్టుకు లారా రిప్లే ఇచ్చాడు. ఇక డబ్ల్యూటీసీ (2023-25) సైకిల్‌లో భాగంగా భారత జట్టు తమ తొలి సిరీస్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. విండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ భారత్ ఆడనుంది. ఇరు జట్ల మధ్య జులై 12-16 మధ్య తొలి టెస్టు (డొమినికాలో), జులై 20-24 మధ్య రెండో టెస్టు (ట్రినిడాడ్)లో జరుగుతాయి.

# సంచలనం.. 34 పరుగులకే ఆలౌట్; భారత్ ఘన విజయం




ఏసీసీ వుమెన్స్ ఎమర్జింగ్ ఆసియా కప్‌లో సంచలనం చోటుచేసుకుంది. లీగ్‌లో భాగంగా మంగళవారం హాంగ్ కాంగ్ వుమెన్స్, ఇండియా వుమెన్స్-ఏ మధ్య మ్యాచ్ జరిగింది.కాగా మ్యాచ్‌లో ఇండియా వుమెన్స్ బౌలర్ల దాటికి హాంగ్‌కాంగ్ కేవలం 34 పరుగులకే ఆలౌట్ అయింది. శ్రేయాంకా పాటిల్ ఐదు వికెట్లతో చెలరేగగా.. పార్శవీ చోప్రా, మన్నత్ కశ్యప్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టగా.. తిటాస్ సాదు ఒక వికెట్ తీశాడు.హాంగ్ కాంగ్ బ్యాటర్లలో మరికో హిల్ 14 పరుగులతో టాప్ స్కోరర్ కాగా.. మిగతా పది మంది సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అందులో నాలుగు డకౌట్‌లు ఉన్నాయి. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇండియా-ఏ వుమెన్స్ 5.2 ఓవర్లలో వికెట్ నష్టపోయి 38 పరుగులు చేసి టార్గెట్‌ను అందుకుంది. గొంగిడి త్రిష 19, ఉమా చెత్రీ 16 పరుగులు చేశారు. టోర్నీలో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా-ఏ వుమెన్స్ భారీ విజయం అందుకొని టేబుల్ టాపర్స్‌గా ఉన్నారు.

# ద్రవిడ్‌కు గుడ్‌బై.. టీమిండియా హెడ్‌కోచ్‌గా ధోనిని నియమించిండి!






ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత జట్టు ఘోర ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై ఇప్పటికీ తీవ్ర విమర్శల వర్షం కురుస్తోంది.వీరిద్దరిని తమ పదవిలనుంచి తప్పించాలని చాలా మంది డిమాండ్ చేస్తున్నారు. రోహిత్ శర్మ స్థానంలో వెటరన్ ఆటగాడు అజింక్యా రహానేకు టెస్టు జట్టు పగ్గాలు అప్పజెప్పాలని పలువరు సూచిస్తున్నారు.ఇక ఏడాది అక్టోబర్, నవంబర్‌లో జరగనున్న వన్డే ప్రపంచకప్ తర్వాత భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగియనుంది. అయితే ద్రవిడ్ పదవీకాలన్ని బీసీసీఐ పెంచే యోచనలో లేనట్లు తెలుస్తోంది. 2021లో రవిశాస్త్రి నుంచి కోచింగ్ బాధ్యతలు స్వీకరించిన ద్రవిడ్.. తన మార్క్ చూపించలేకపోయాడనే చెప్పుకోవాలి.ద్రవిడ్ నేతృత్వంలో ముఖ్యంగా ఆసియాకప్-2022, టీ20 ప్రపంచకప్-2022, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ సిరీస్, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత జట్టు ఓటములను చవిచూసింది. ఈ క్రమంలోనే బీసీసీఐ ద్రవిడ్‌ను సాగనింపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇక ద్రవిడ్ తర్వాత భారత జట్టు హెడ్‌కోచ్ బాధ్యతలు టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని లేదా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జస్టిన్ లాంగర్‌కు అప్పజెప్పాలని అభిప్రాయపడుతున్నారు.

# బాధ కలిగిన మాట నిజమే..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మరోసారి రన్నరప్‌కే పరిమితమైంది. డబ్ల్యూటీసీ 2021-23 విజేతగా ఆస్ట్రేలియా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్లో టీమిండియాపై 209 పరుగుల తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా సగర్వంగా టైటిల్‌ను అందుకుంది.అయితే టెస్టుల్లో వరల్డ్ నెంబర్‌వన్ బౌలర్‌గా ఉన్న రవిచంద్రన్ అశ్విన్‌ను తుది జట్టులోకి ఎంపిక చేయకపోవడం ఆశ్చర్యం కలిగించింది. అశ్విన్ స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను అదనపు పేసర్‌గా తీసుకొచ్చారు. అయితే ఈ నిర్ణయంపై విమర్శలు వచ్చినప్పటికి మ్యాచ్ ముగిసేవరకు అశ్విన్ స్పందించలేదు. తాజాగా డబ్ల్యూటీసీ ఫైనల్ ముగిసిన అనంతరం అశ్విన్ ఎట్టకేలకు నోరు విప్పాడు.ట్విటర్ ద్వారా స్పందించిన అశ్విన్ ముందుగా ఆస్ట్రేలియాకు శుభాకాంక్షలు తెలిపాడు. "డబ్ల్యూటీసీ టైటిల్ సాధించిన పాట్ కమిన్స్ సేనకు కంగ్రాట్స్. ఈ విజయానికి వారు అర్హులు. నన్ను ఎంపిక చేయకపోవడంపై పెద్దగా బాధ లేదు. ఎంత కష్టపడినా జట్టులో 11 మందికి మాత్రమే చోటు ఉంటుంది. వికెట్ పేసర్లకు అనుకూలంగా ఉండడంతో ఒక స్పిన్నర్ చాలనుకొని జడేజాను ఆడించారు. అయితే టీమిండియా ఓటమి బాధ కలిగించింది నిజమే.మన జట్టులో కొన్ని లోపాలున్నప్పటికి గెలవడానికి ప్రయత్నించిన పోరాటం బాగుంది. రెండేళ్లు కష్టపడితే డబ్ల్యూటీసీ ఫైనల్ వరకు వచ్చాం. ఇలా ఆఖరి మెట్టుపై బోల్తా పడడం బాధనే కలిగిస్తుంది కదా. ఇంకో విషయం ఏంటంటే.. ఈ రెండేళ్లలో నాతో పాటు ఎన్నో టెస్టు మ్యాచ్‌లు ఆడిన సభ్యులకు.. ముఖ్యంగా కోచింగ్, సపోర్ట్ స్టాఫ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. త్వరలోనే మీ ముందుకు వస్తా" అంటూ తెలిపాడు.ఇక డబ్ల్యూటీసీ 2021-23 సైకిల్‌లో టీమిండియా తరపున అశ్విన్ అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు. ఈ సైకిల్‌లో అశ్విన్ మొత్తంగా 61 వికెట్లు పడగొట్టాడు. అయితే ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియోన్ అదే డబ్ల్యూటీసీ ఫైనల్లో మొత్తంగా ఐదు వికెట్లు(తొలి ఇన్నింగ్స్‌లో ఒకటి, రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు) పడగొట్టాడు.




# ఎన్టీఆర్ 32 రేసు లో ఉన్నది ఎవరు..?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు. పాన్ ఇండియా లెవెల్ లో ప్లాన్ చేసిన ఈ సినిమా 2024 ఏప్రిల్ 5న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఎన్టీఆర్ సరసన అందాల భామ జాన్వి కపూర్ ఈ మూవీ లో హీరోయిన్ గా నటిస్తుంది.సినిమా కు అనిరుద్ మ్యూజిక్ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల ను పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వర లో మరో మేజర్ షెడ్యూల్ జరుపుకుంటుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో సినిమా ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే.మైత్రి మూవీ మేకర్స్ ప్రశాంత్ నీల్ కలిసి ఎన్టీఆర్ కోసం ఒక భారీ బడ్జెట్ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ నెక్స్ట్ ఇయర్ మార్చి లో మొదలవుతుందని తెలుస్తుంది. దీని తో పాటు గా వార్ 2లో కూడా ఎన్టీఆర్ హృతిక్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నాడని తెలిసిందే.అయాన్ ముఖర్జీ డైరెక్షన్లో తెరకెక్కే వార్ 2 సినిమా కూడా నెక్స్ట్ ఇయర్ సెట్స్ మీదకు వెళ్లనుంది. ఎన్టీఆర్ 32వ సినిమా ఇదే అయ్యే ఛాన్స్ ఉంది. ఒకవేళ ఆ సినిమా లేట్ అయితే ప్రశాంత్ నీల్ తర్వాత మరో పాన్ ఇండియా డైరెక్టర్ తో ఎన్టీఆర్ సినిమా ఉంటుందని తెలుస్తుంది.అది ఎవరు అంటే క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ అని టాక్. అసలైతే ఎన్టీఆర్ త్రివిక్రం తో సినిమా చేయాల్సి ఉండగా మహేష్ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో త్రివిక్రం సినిమా ఫైనల్ అయినట్టు తెలుస్తుంది. అందుకే ఎన్టీఆర్ పుష్ప మేకర్ సుకుమార్ తో సినిమా చేయాలని అనుకుంటున్నాడట. సుకుమార్ తో ఎన్టీఆర్ ఈసారి ఒక ప్రయోగాత్మక సినిమా చేస్తాడని టాక్. పుష్ప సినిమా తో నేషనల్ వైడ్ గా సుకుమార్ సత్తా ఏంటో తెలిసింది. పుష్ప తర్వాత ఎన్.టి.ఆర్ తోనే సుకుమార్ సినిమా ఉంటుందని అంటున్నారు.ఒక వేళ ఎన్టీఆర్ బిజీ ఉంటే మాత్రం విజయ్ దేవరకొండ తో సుకుమార్ ఓ సినిమా ప్లానింగ్ లో ఉంది అది పూర్తి చేశాక తారక్ సినిమా చేస్తారని తెలుస్తుంది. ఎన్టీఆర్ సుకుమార్ కాంబో ఆల్రెడీ నాన్న కు ప్రేమతో సినిమా చేశారు. ఈసారి చేస్తే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో షేక్ చేసే సినిమా చేయాలని ఫిక్స్ అయ్యారు.ఇక సుకుమార్ తర్వాత ఎన్టీఆర్ మరోసారి రాజమౌళి డైరెక్షన్ లో సినిమా చేయాలని అనుకుంటున్నాడు. తారక్ చేద్దాం అంటే రాజమౌళి కాదనడు. ఖీఖీఖీ తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ అవుతుందని తెలుస్తుంది. మొత్తానికి తన క్రేజీ లైనప్ తో ఎన్టీఆర్ తన ఫ్యాన్స్ కి ఫుల్ మాస్ ట్రీట్ అందించేందుకు సిద్ధమవుతున్నాడు.

# అలా వల్లో వేసుకోవడం ఓకే కానీ.. అసలు పని మాత్రం జరగట్లేదు..!

ఒకప్పుడంటే ఏమో గానీ ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక హీరోయిన్స్ కి విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఇదివరకు ఏదైనా సినిమా కు ఆడిషన్ ఇవ్వాలంటే సెపరేట్ ఫోటో షూట్ చేసి పంపించేవారు. కానీ ఇప్పుడు అలా కాదు కొద్ది గా యాక్టింగ్ మీద ఇంట్రెస్ట్ ఉంటే చాలు ఫోటో షూట్స్ చేసి దర్శకుల దృష్టి లో పడుతున్నారు.తద్వారా అవకాశాలు అందుకుంటున్నారు. ఈ క్రమంలో హీరోయిన్స్ అయితే ఇక ఫోటో షూట్స్ తో రచ్చ రంబోలా చేస్తున్నారు. హిట్టు ఫ్లాపుల తో సంబంధం లేకుండా అవకాశాలు ఉన్నా లేకపోయినా సరే హీరోయిన్స్ వారి సోషల్ మీడియా లో ఫోటో షూట్స్ తో హంగామా చేస్తున్నారు.వారి ఫోటో షూట్స్ వల్ల అవకాశాలు వస్తాయో లేదో తెలియదు కానీ కెరీర్ గ్రాఫ్ సరిగా లేని హీరోయిన్స్ కూడా ఫాలోవర్స్ విషయం లో అదరగొట్టేస్తున్నారు. అయితే ఈ ఫోటో షూట్స్ సినిమా అవకాశాలుగా మాత్రం మారట్లేదు. అయినా సరే హీరోయిన్స్ అందరు ఫోటో షూట్స్ తో హడావిడి చేస్తున్నారు. ఫాం లో ఉన్న స్టార్ హీరోయిన్ దగ్గర నుంచి నిన్న మొన్న సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన భామల వరకు ఫోటో షూట్స్ తో రెచ్చిపోతున్నారు.కొందరు ఈ ఫోటో షూట్స్ తోనే తమ హాట్ అప్పీల్ తో ఎలాంటి పాత్రల కైనా సిద్ధమనే హింట్ ఇస్తుంటే.. కొందరు తమ గ్లామర్ షోతో ఫాలోవర్స్ ని పెంచుకుంటున్నారు. రోజుకొక సరికొత్త ఫోటో షూట్ తో ఫాలోవర్స్ ని తెగ డిస్టర్బ్ చేస్తున్నారు కథానాయికలు. అయితే కొందరు ఈ ఫోటో షూట్స్ కి దూరంగా ఉంటున్నారు మాక్సిమం నెంబర్ ఆఫ్ హీరోయిన్స్ ఫోటో షూట్స్ తోనే తమ ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. ఇక సోషల్ మీడియా చిట్ చాట్ కూడా వారిని ప్రేక్షకుల కు మరింత దగ్గరయ్యేలా చేస్తున్నాయి.ఈ ఫోటో షూట్స్ హీరోయిన్స్ కెరీర్ కు ఎంత వరకు ప్లస్ అవుతాయో తెలియదు కానీ ఆడియన్స్ వారిని మర్చిపోకుండా చేయడం లో మాత్రం సహకరిస్తున్నాయి. హీరోయిన్స్ ఫోటో షూట్స్ ప్రస్తుతం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. తమకు నచ్చిన స్టార్ హీరోయిన్ ఫోటో షూట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటే.. ఆడియన్స్ ని ఎలాగైనా వల్లో వేసుకోవాలని కుర్ర హీరోయిన్స్ తెగ ట్రై చేస్తుంటారు.కొందరు హీరోయిన్స్ అయితే సినిమాల కన్నా ఈ ఫోటో షూట్స్ చేస్తే చాలని కూడా ఫిక్స్ అయినట్టు అనిపిస్తుంది. దీని వల్ల సోషల్ మీడియా లో బీభత్స మైన ఫాలోయింగ్ పెంచుకోవడంతో ఇన్ స్టాగ్రాం లో యాడ్స్ కూడా చేసే అవకాశాలు అందుకుంటున్నారు.



# గురూజీతో బన్నీ.. ఈసారి సునామీనే



తెలుగు సినీ ఇండస్ట్రీలో కొన్ని డైరెక్టర్ – హీరో కాంబినేషన్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఫలానా వాళ్ల కలయికలో సినిమాల కోసం వాళ్ల అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఆసక్తిగా వేచి చూస్తూ ఉంటారు. ఆ కాంబోల్లో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జోడీ ఒకటి. వీళ్ల కలయికలో వచ్చిన చిత్రాలన్నీ సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే.'జులాయి' 'సన్నాఫ్ సత్యమూర్తి' 'అల.. వైకుంఠపురములో' వంటి బ్లాక్ బస్టర్ మూవీల తర్వాత అల్లు అర్జున్ను త్రివిక్రమ్ శ్రీనివాస్ మరోసారి డైరెక్ట్ చేయబోతున్నాడు. తాజాగా ఈ విషయాన్ని ప్రముఖ తెలుగు ఓటీటీ దిగ్గజం ఆహా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ ఫొటోను కూడా షేర్ చేసింది. ఇందులో షూటింగ్ స్పాట్లో బన్నీ గురూజీ కలిసి కనిపించారు.అల్లు అర్జున్ – త్రివిక్రమ్ శ్రీనివాస్ కొత్త ప్రాజెక్టుపై ఆహా ట్విట్టర్ ద్వారా ప్రకటన చేసింది. ఇందులో 'కలిశారు మళ్లీ ఇద్దరు.. ఇక రికార్డుల వేట మొదలు. అది ఎవరో కాదు.. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అల్లు అర్జున్ను డైరెక్టర్ చేస్తున్నారు. అతి పెద్ద మూవీ పండుగ చేసుకుందామా? ఎంటర్టైన్మెంట్ సునామీ కోసం సిద్ధంగా ఉండండి. పూర్తి వివరాలు త్వరలో' అని వెల్లడించారు.త్రివిక్రమ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ మరోసారి నటించ బోతున్నాడన్న ప్రకటన వచ్చినా.. అసలు వీళ్లిద్దరూ ఎందుకు కలిశారు అన్న దానిపై మాత్రం ఆహా సంస్థ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. దీంతో వీళ్లిద్దరూ యాడ్ చేస్తున్నారా? టాక్ షో చేస్తున్నారా? లేక సినిమా చేస్తున్నారా? చెప్పండి అంటూ తాజాగా ఆహా వీడియో సంస్థ చేసిన ఈ ప్రకటనపై నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప ది రూల్' మూవీలో నటిస్తున్నాడు. సుకుమార్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మరోవైపు గురూజీ మాత్రం సూపర్ స్టార్ మహేశ్ బాబుతో సినిమాను చేస్తున్నాడు. 'గుంటూరు కారం' అనే టైటిల్తో వస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కాబోతుంది. దీనితో పాటు త్రివిక్రమ్ 'బ్రో' మూవీకీ పని చేస్తున్నారు.



# దక్షిణాది పరిశ్రమ పై అవికా షాకింగ్ కామెంట్స్..!

దక్షిణాది సినీ పరిశ్రమ పై యంగ్ హీరోయిన్ అవికా గోర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బాలికా వధు అనే టెలివిజన్ షోతో బాలనటి గా తన కెరీర్ ని మొదలుపెట్టింది. ఆ తర్వాత మరొక టీవీ షో "ససురల్ సిమర్ కా"తో అలరించింది. ఆ వెంటనే ఉయ్యాల జంపాల మూవీ తో టాలీవుడ్ కి పరిచయం అయ్యింది.ఆ మూవీ హిట్ కావడంతో ఆమెకు వరసగా అవకాశాలు అందుకుంది. "లక్ష్మీ రావే మా ఇంటికి" "సినిమా చూపిస్త మావా" "తాను నేను" "ఎక్కడికి పోతావు చిన్నవాడా" "రాజు గారి గది 3" వంటి చిత్రాల తో అలరించింది. పెద్దగా హిట్లు తన కెరీర్ లో లేకపోవడంతో అవకాశాలు తగ్గాయి. దీంతో ప్రేక్షకుల కు దూరమైంది.కాగా తాజాగా అవికా దక్షిణాది పరిశ్రమ పై షాకింగ్ కామమెంట్స్ చేసింది. ఇంటర్వ్యూలో బాలీవుడ్ సౌత్ సినిమాబల పై ఉన్న అభిప్రాయాన్ని అడగగా ఆమె నెపోటిజం ప్రస్తావన తీసుకురావడం గమనార్హం. స్టార్ పవర్ అంటే సౌత్ అని అవికా పేర్కొంది. దక్షిణాదిలో స్టార్స్ ని బట్టే సినిమాలు ఆడతాయని ఆమె చెప్పింది.



నెపోటిజం దక్షిణాది సినీ పరిశ్రమలో చాలా ఎక్కువ అని బాలీవుడ్ ప్రేక్షకులు చూస్తున్నట్టు దక్షిణాదివారు చూడరు అని ఆమె చెప్పడం గమనార్హం.బాలీవుడ్ సినిమాల పై వివక్షత పెరిగిందని సౌత్ సినిమాలు చూసి వాటిని బాలీవుడ్ లో రీమేక్ చేసే స్థాయికి తీసుకువచ్చారు అని ఆమె పేర్కొంది. దక్షిణాది పరిశ్రమ లో ముఖ్యంగా తెలుగు లో నెపోటిజం చాలా ఎక్కువగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు కూడా దీని ని బాగా హైప్ చేస్తున్నారని ఆమె పేర్కొనడం విశేషం.కాగా ప్రస్తుతం అవికా చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆమె కు మంచి అవకాశాలు ఇచ్చిన తెలుగు సినీ పరిశ్రమ పై ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుందని మండిపడుతున్నారు.

# ప్రభాస్ శ్రీను ప్రభాస్ కి అందుకే స్నేహితుడయ్యాడు!



ప్రభాస్ శ్రీను ఈ పేరు తెలియని వారుండరు. రెండు దశాబ్ధాల ప్రయాణంలో 300లకు పైగా సినిమాలు చేసారు. కమెడియన్ గా..విలన్ గా...క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తిండిపోయే నటుడు. తనదైన శైలి నటనతో ప్రేక్షకుల్ని మెప్పించే నటుడు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కి అసిస్టెంట్ గా.. మంచి స్నేహితుడిగా గుర్తింపు ఉంది. మరి ఇదంతా ప్రభాస్ శ్రీను కి ఎలా సాధ్యమైంది? పరిశ్రమలో అతని జర్నీ ఎలా సాగింది? అంటే ఎన్నో ఆసక్తికర సంగతులు చెప్పారు.'దర్శకుల వల్లే ఇన్ని సినిమాలు చేయగలిగాను. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాను. అందుకో సం రాత్రి పగలు శ్రమించాను. నా పూర్తి పేరు శ్రీనివాసరావు. పుట్టింది వైజాగ్ దగ్గర తగరపు వలస. పెరిగింది..చదువు అంతా శ్రీకాకుళంలోనే.చిన్నప్పట నుంచి సినిమాలంటే పిచ్చి. 'కేడీ నెంబర్ వన్' సినిమా వచ్చినప్పుడు తెల్ల చొక్కా వేసుకుని..దాని మీద కేడీ నెంబర్ వన్ అని రాసి డాబా ఎక్కి అరిచాను. అది చూసి నాన్న కొట్టారు. 'కేడీ నెంబర్ కాదు..రౌడీ నెంబర్ వన్' లా ఉన్నావ్ అన్నారు.సినిమాల్లోకి వెళ్తాను అనగానే అంతా సూటిపోటి మాటలే. నల్లగా ఉన్నానని వెక్కిరించే వాళ్లు. నాన్న డాకర్ట్ చేయాలని ఆయన చేయని ప్రయత్నం లేదు. నాన్న గారికి శరత్ బాబు గారు స్నేహితులు కావడంతో ..ఆయన సహకారంతో యాక్టింగ్ ట్రైనింగ్ తీసుకోవడం..నటుడు అవ్వడం జరిగింది. అంతేగానీ కచ్చితంగా నటుడు అవ్వాలని నేను ఏరోజు అనుకోలేదు. ప్రభాస్ సత్యానంద్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ లో పరిచయం. నన్ను చూసి ఇద్దరు బాగా నవ్వుకునేవారు.ట్రైనింగ్ లో ఉన్నప్పుడు ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఎలాంటి అవకాశం రాకపోవడంతో ప్రభాస్ నాతో ఉండు అన్నారు. అప్పటి నుంచి అతనితో మంచి స్నేహం ఉంది. పరిశ్రమలో చాలా మంది స్నేహితులున్నారు. కానీ నేను ఏదైనా ముందు ప్రభాస్ తోనే షేర్ చేసుకుంటా.అన్నీ ఆయనే నాకు. ప్రభాస్ కి కోపం ఎక్కువ. ఆయన సైలెంట్ కాదు వైలెంట్. ఆ సమయం లో ఎం మాట్లాడరు. కోపం ఎందుకొచ్చిందో మనకి అర్ధం కాదు. ఆయన్ని మమూలు మనిషిని చేయడానికి చాలా ట్యాలెంట్ కావాలి. నాకు ఆట్యాలెంట్ ఉంది కాబట్టే డార్లింగ్ నన్ను పెట్టుకున్నారు' అని అన్నారు.

# నిర్మాతతో నిఖిల్ కి గొడవ..? స్పై మూవీ విడుదల వాయిదా?



టాలెంటెడ్ యంగ్ హీరోల్లో నిఖిల్ పేరు ముందు వినపడుతుంది. ఆయన ఎంచుకునే సినిమాలు చాలా భిన్నంగా ఉంటాయి. డిఫరెంట్ జోనర్స్ మూవీని ఎంచుకొని తన కెరీర్ లో ముందుకు దూసుకుపోతున్నాడు. ఇటీవల కార్తికేయ2 సినిమాతో హిట్ కొట్టిన ఆయన స్పై మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయిపోయాడు. అయితే ఇప్పటి వరకు తన కెరీర్ లో ఎలాంటి వివాదాలకు పోకుండా ప్రశాంతంగా కెరీర్ ని బిల్డ్ చేసుకుంటున్న ఆయన తాజాగా వివాదాల్లో చిక్కుకున్నాడు.తన కొత్త సినిమా స్పై మూవీ విషయంలో ఆయన నిర్మాతతో గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ గొడవ కారణంగా మూవీ విడుదల వాయిదా పడినట్లు వార్తలు వినపడుతున్నాయి. నిజానికి ఈ సినిమా జూన్ 29న విడుదల కావాల్సి ఉంది. అయితే నిర్మాతతో వచ్చిన గొడవ కారణంగా ఇప్పుడు సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది అనే క్లారిటీ లేకుండా పోయింది.వీరి మధ్య గొడవ వచ్చింది అనడానికి కారణాలు లేకపోలేదు. ఇటీవల మూవీ కి సంబంధించి నిర్మాతలు ఓ పాటను విడుదల చేయగా దానిని హీరో కొంచెం కూడా ప్రమోట్ చేయలేదు. కనీసం సోషల్ మీడియాలో కూడా షేర్ చేయలేదు. దీంతో అనుమానం మొదలైంది.ఈ మూవీ రిలీజ్ ఎలాగైనా ఈ నెల 29న విడుదల చేయాలని నిర్మాతలు పట్టుపడుతుంటే లేదు కొంత కాలం వాయిదా వేయాలని నిఖిల్ కోరుతున్నారట. ఈ విషయంలోనే వారి మధ్య విభేధాలు తలెత్తాయనే ప్రచారం జరుగుతోంది.ఈ సినిమా షూటింగ్ పెండింగ్లో ఉందని పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదని వార్తలు వినపడుతున్నాయి. అందుకే నిఖిల్ ఈ చిత్రాన్ని తదుపరి తేదీకి వాయిదా వేయాలని కోరుతున్నారట.అయితే నిర్మాతలు అందుకు సిద్ధంగా లేరు.ముందుగానే మూవీ డేట్ అనుకున్నారు కాబట్టి ఈ క్రమంలో అమేజాన్ కి ఓటీటీ రైట్స్ అమ్మేశారట. అందుకే నిర్మాతలు వాయిదా వేయడానికి అంగీకరించడం లేదు. వారు వ్యాపార కోణంలో ఆలోచిస్తున్నారు. కాబట్టి నిర్మాతలకు కూడా వెనక్కి తగ్గడం లేదు. వాయిదా వేస్తే నష్టం వస్తుందని వారు భయపడుతున్నారు. దీంతో ఆ విషయంలో వారి మధ్య గొడవ జరిగిందని ప్రచారం జరుగుతుంది.

# నిషేధిత ప్లాస్టిక్ వాడరాదు.



-మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి.

ఎమ్మిగనూరు జూన్ 13 విభారె న్యూస్.మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆదేశాల మేరకు, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సత్తన్న ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనివాస టాకీస్ నుండి సోమేశ్వర టాకీస్ వరకు ప్లాస్టిక్ రైడ్ నిర్వహించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడం జరిగింది. పట్టణంలోని ప్రజలందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడరాదని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల అనేకమైన నష్టాలు ఉన్నాయని వారు తెలియజేస్తూ, నిషేధితసింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగదారులు, అమ్మకదారులు, వ్యాపారస్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడినట్టయితే వారి పైన జరిమానాలు విధించడం జరుగుతుందని,వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ నిషేధం లో భాగ్యస్వాములు కావాలని వారు సూచించి,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా ఉపయోగించే వస్తువులను, వినియోగించాలని వారు తెలియజేశారు. ప్రతి ఒక్క దుకాణదారుడు రెండు బుట్టలు వాడాలని వారు తెలియజేశారు. ఈనిబంధనలు ఉల్లంఘించిన ఎడల జరిమానాల విధించి షాప్ లైసెన్స్ క్యాన్సల్ చేయబడతాయని వారు తెలియజేశారు. ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్క వ్యాపారస్తులు తమ విధిగా,బాధ్యతగా, స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్లాస్టిక్ నిషేధంకు సహకరించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసులు, సత్యన్న సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## అహోబిలం కు జనసైనికుల పాదయాత్ర



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 13 విభారె న్యూస్:- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇన్చార్జి మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో జన సైనికులు స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కూడా పూజలు నిర్వహించేందుకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ రేపటినుండి అన్నవరం నుండి భీమవరం వరకు ప్రారంభించనున్న వారాహి యాత్రను పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని కోరుతూ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం తమ నాయకుని యాత్రను నిర్వీర్యం చేసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా ఈ యాత్ర ఆగదని పేర్కొన్నారు. మండే సూర్యునికి అరచేతులు అడ్డు పెడితే అంత మూర్ఖత్వం ఇంకోటి లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న విద్య కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంగుల



ఆళ్ళగడ్డ ప్రతినిధి విభారె న్యూస్ జూన్13:-ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామంలో మంగళవారం "జగనన్న విద్యా కానుక "ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వైసిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యా కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదువుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి జెడ్పీటీసీ పయిడేల శకుంతలమ్మ ,సొసైటీ చైర్మన్ భూమా చెంచి రెడ్డి ఏపీ యాదవ సంఘం డైరెక్టర్ బత్తుల నాగేశ్వర రావు గారు,మోహన్ నాయుడు,వైఎస్సార్సీపీ నాయకులు మహబూబ్ బాషా,సర్పంచ్ పద్మిని,భూమా శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణకు విరాళం అందించిన హైదరాబాదు వాస్తవ్యులు.




శ్రీశైలం జూన్ 13 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి నిత్యం భక్తులకు అన్న ప్రసాద వితరణము జరుగుతూ ఉన్నది. ఈ కార్యక్రమమునకు హైదరాబాదు వాస్తవ్యులు రు.1,00,116 లు విరాళమును అందజేశారు. వారికి దేవస్థానం వారిచే భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల చిత్రపటమును, స్వామివారి ప్రసాదమును, బాండ్ పేపర్ ను అందజేసి స్వామి అమ్మ వార్ల దర్శనమును కల్పించినారు.

## జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ మురళి.

కర్నూలు జూన్ 13 విభారె న్యూస్.జిల్లాలో పోలీసు వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉన్నతాధికారులు, పోలీసువారికి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మంగళవారం ఉత్తమ అవార్డును అందజేశారు. అందులో భాగంగా ఎస్బి హెడ్ కానిస్టేబుల్ మురళి ఎస్పీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ మురళికి ఎమ్మిగనూరు పోలీస్ సిబ్బంది, వారి ఆప్త మిత్రులు, తదితరులు ఆయనను ప్రశంసించారు.




# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో రాయితీ ఇవ్వాలి.



- డీఈఓ కు వినతి పత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే.

కర్నూలు జూన్ 13 విభారె న్యూస్.కర్నూలు జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్ల లకు మొత్తం ఫీజులో 60 శాతం రాయితీ ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) డీఈఓ రంగారెడ్డిని కోరింది. మంగళవారం ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప,జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, శ్రీనాథ్ రెడ్డి లు డీఈఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మంది చాలీ, చాలని వేతనాలతో జీవితం సాగిస్తున్నార న్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకురావడంలో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పిల్లలకు మంచి విద్య కూడా అందించలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. దీంతో జర్నలిస్టుల వినతి మేరకు గతంలో ఉన్న కలెక్టర్లు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 60 శాతం రాయితీ ఇచ్చే విధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. గత కొన్నేళ్లుగా జిల్లాలో అన్ని స్కూల్స్ లో అమలవుతూ వస్తోందన్నారు. అయితే ఈ ఏడాది కొన్ని స్కూల్స్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని డీఈఓ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో మాదిరి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కొనసాగించాలని కోరారు. దీనిపై డీఈఓ స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో 60 శాతం రాయితీ అందేలా జిల్లా లోని ఎంఈఓ లకు ఆదేశాలు ఇస్తామని చెప్పారు.

# ఈ నెల 16 నుంచి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రపంచ ఒలింపిక్ డే రన్ సెలబ్రేషన్స్ ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ ఢ గేమ్ మీట్ - 2023 ఒలంపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.ఇ.జగదీష్ కుమార్,జి.శ్రీనివాసులు

కర్నూల్ :ప్రపంచం అంతా నిర్వహించుకునే క్రీడా పండుగ ఒలింపిక్ డే ను పురస్కరించుకుని ,కర్నూలు నగరంలోని, స్పోర్ట్స్ అవుట్డోర్ స్టేడియంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఒలింపిక్ డే రన్ సెలబ్రేషన్స్ లో భాగంగా విద్యార్థులకు ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ ఢ గేమ్ పోటీల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా.ఒలింపిక్ అధ్యక్షులు కె.ఇ.జగదీష్ కుమార్, కార్యదర్శి జి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఆయా క్రడాంశలలో క్రీడలకు సంబంధించి ఇంచార్జిల ఆధ్వర్యంలో కొనసాగుతాయని చెప్పారు. 16వ తేదీన తైక్వాండో శోభన్ బాబు (8074838492), రోలర్ స్కేటింగ్ సునీల్ కుమార్ సెల్ నంబర్ 9440756125, బాస్కెట్ బాల్ , దాదా బాషా, సెల్ నంబర్ 998516007, అథ్లెటిక్స్ శివ,ఠాగూర్, సెల్ నంబర్ 9490905237,9030303074,జూడో బి.శ్రీధర్, సెల్ నంబర్ 7675088449.17వ తేదీన యోగా ,అవినాష్, సెల్ నంబర్ 9247400100, టెన్నికాయిట్, పి.వెంకట రమణ సెల్ నంబర్ 7981776081, వాలీబాల్ , అహ్మద్ షరీఫ్, సెల్ నంబర్ 7995314562, సెపక్ తక్రా, చంద్ర, సెల్ నంబర్ 9866621891,హాకీ, ద్వారకేష్, ఆదినారాయణ సెల్ నంబర్ 9652830048,7780226191, హ్యాండ్ బాల్ ,రుద్రారెడ్డి సెల్ నంబర్ 7013111743 18వ తేదీన ఉషూ టీ.శ్రీనివాసులు, సెల్ నంబర్ 9440047196, ఈత నరసింహులు సెల్ నంబర్ 9154076117,19వ తేదీన ఫుట్ బాల్ పాల్ విజయ కుమార్ సెల్ నంబర్ 9704243209, కబడ్డీ ,రాజశేఖర్, సెల్ నంబర్ 9440310645, జిమ్నాస్టిక్ నాయబ్ రసూల్ సెల్ నంబర్ 9666144047, 20వ తేదీన చెస్ రాము సుబ్బారెడ్డి, 9010451585, క్యారమ్స్ చేన్న కేశవరాజు, ఈశ్వర్ నాయుడు,సెల్ నంబర్ 9989982655 ల ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఇంచార్జ్ లకు ఫోన్ ద్వారా సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు .

# బడిలో అడుగుపెట్టగానే విద్యార్థులకు... జగనన్న విద్యా కానుక

- జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి...





నంద్యాల జూన్ 13 స్థానిక చాపిరేవుల గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి...సర్పంచ్, ఎంపిపి,ఎంఈఓ, ప్రధానోపాధ్యాయురాలుతో కలిసి విద్యార్థి విద్యార్థినులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు.జగనన్న నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చడమే కాకుండా పిల్లలు బాగా చదవాలంటే వారికి పౌష్టిక ఆహారం కూడా అవసరమని అందుకోసం బడులలో మధ్యాహ్నం భోజనం మెనూ కూడా మార్చడం జరిగింది.

## జర్నలిస్ట్ పిల్లలకు విద్యా సంస్థల్లో 60 శాతం రాయితీ ఇవ్వాలి.

-డీఈఓ కు వినతి పత్రం అందజేసిన ఏపీజే ఎఫ్ నాయకులు.



కర్నూలు జూన్ 13 విభారె న్యూస్.కర్నూలు జిల్లాలో వివిధ ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పలువురు నిరుద్యోగులు జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న విషయం తమరికి తెలిసిందే. అయితే చాలీ చాలని వేతనాలతో జీవనోపాధికి పలు అవస్థలు పడుతున్న జర్నలిస్టుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పదవ తరగతి దాకా ఫీజు మొత్తాల్లో 60 శాతం రాయితీతో జర్నలిస్టుల సంతానానికి విద్యను అందించేలా ఆయా యాజమాన్యాలకు తమరు ఆదేశాలను జారీ చేయాల్సిందిగా తమరిని కోరుతున్నాము. ఇప్పటికే పలు జిల్లాల్లో ఈ అవకాశం జర్నలిస్టుల పిల్లలకు అందుబాటులో ఉంది. మన జిల్లాలో సైతం కొన్ని యాజమాన్యాలు 60 శాతం రాయితీతో విద్యను అందిస్తున్నాయి. అయితే కొన్ని యాజమాన్యాలు అందుకు సుముఖత వ్యక్తం చేయనందున తమరు ఈ విషయంలో శ్రద్ధ వహించి, జర్నలిస్టుల పిల్లలకు తగిన న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాము.కార్యక్రమంలో టి.రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం, యం. సాయికుమార్ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్యాముల, కుమార్, ప్రసాద్, రామ స్వామి, సురేష్, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం సచివాలయం తనిఖీ నిర్వహించిన ఈ ఓ ఆర్డీ ,ఎంపీడీవో



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 13 విభారె న్యూస్:-ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం సచివాలయాన్ని మంగళవారం ఈ ఓ అర్డి తాహెర్ హుస్సేన్, ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు సమావేశం నిర్వహించి వైయస్సార్ బీమా, బయోమెట్రిక్ సేవలు, డ్రస్ కోడ్ గురించి తెలియజేశారు. అలాగే గ్రామాభివృద్ధి లో భాగంగా నూతన సచివాలయం, ఆర్ బి కె, పీహెచ్సీ, అంగన్వాడీ కేంద్రాల ను కూడా అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సమావేశంలో కేడీసీసీబ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు...

పరిశీలించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి...





నంద్యాల జూన్ 13 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం 5 మెడికల్ కళాశాలలకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది 750 మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు సువర్ణ అవకాశం లభించిందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. అనుమతి పొందిన కళాశాలల్లో నంద్యాల మెడికల్ కళాశాల వుండటం సంతోషంగా ఉందన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం పనులు వేగవంతంగా చేపడుతున్న నేపద్యంలో పనుల పురోగతిని తెలుసుకునేందుకు నేడు ఎమ్మెల్యే నిర్మాణ పనులను పరిశీలించి మరింత వేగవంతంగా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి ప్రధానంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ సెగ్మెంట్లలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది విద్యా సంవత్సరం 5 మెడికల్ కళాశాలలకు అడ్మిషన్లు చేపట్ట వచ్చని కేంద్ర ప్రభుత్వం అనుమతి తెలిపిందని పేర్కొన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాల నిర్మాణానికి అడ్డంకులు సృష్టించినా కోర్టుల్లో కేసులు గెలిచామన్నారు. అడ్డంకులు లేకపోయి ఉంటే ఇప్పటికే అనుకున్న లక్ష్యం సాధించేవారమన్నారు. ఐనా అధికారుల పర్యవేక్షణలో మరింత వేగవంతంగా నిర్దేశించిన విధంగా నిర్మాణపు పనులు చేపడుతున్నా మని తెలిపారు. దాదాపుగా మొదటి ఏడాదికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నామని, త్వరలోనే మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు భవనాలను అప్పజెప్పాలని కాంట్రాక్టర్ లను, సంభందిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190